## జీవిత సభ్యత్వం

### 2011 జూన్-జూలైలలో పంపిన వారి వివరాలు

| క్ర.సం | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | జూలై 2011 | శ్రీమతి సూరపునేని జోత్స్న, ఏలూరు | 1000.00 |
| 2. | జూలై 2011 | శ్రీమతి కె. శేషలత, హైదరాబాద్ | 1000.00 |
| 3. | జూత్రై 2011 | శ్రీమతి కిలారి శకుంతలమ్మ, నా.సాగర్ | 1000.00 |
| 4. | జూత్రై 2011 | దామా శ్రీనివాసరావు, మిరియాలగూడ | 500.00 |
| 5. | జూలై 2011 | టి. నల్లప్ప, అనంతపురం | 500.00 |
| 6. | జూలై 2011 | వారణాసి శ్రీనివాసరావు, పార్వతీపురం | 1000.00 |
| 7. | జూలై 2011 | పి. రాజేంద్ర మెహెర్, హైదరాబాద్ | 1000.00 |
| 8. | జూలై 2011 | కె. అనీల్ కుమార్, హైదరాబాద్ | 1000.00 |
| | | మొత్తం | **7000.00** |

## చదవండి - చదివించండి

మెహెర్‌బాబా మీ మిత్రులు - బంధువులకు బహుమతిగా అందించండి? చదవండి. వార్షిక చెందా రూ. 100/-, జీవిత సభ్యత్వం - 1000/-

మరిన్ని వివరాలకు ఫోన్- 995 955 3218 సంప్రదించగలరు.

## డొనేషన్స్

శ్రీ రాఘవరపు రామచంద్రరావు, చింతల్, హైదరాబాద్, మెహెర్‌బాబా పత్రిక నిర్వహణా ఖర్చు నిమిత్తం రూ. 200/- విరాళంగా అందజేశారు.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

RNI No. APTEL/2002/7310,
Postal Concession: R&D/RNP/HSE/789/2009-11, **Dt.07-01-2009**

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి :11    సంచిక: 3  హైదరాబాద్    2011 జులై    పేజీలు 40

**Please visit : www.srimeherbaba.com   వార్షిక సభ్యత్వం : రూ. 100/-**



# మెహెరస్థాన్ ధర్మశాల 6వ వార్షికోత్సవం

**2011 జూలై 31 ఆదివారం**

మెహెరస్థాన్ ధర్మశాల 6వ వార్షికోత్సవం సందర్భంగా 2011 జూలై 31 ఆదివారం ఉదయం 7.30 నుండి సాయంత్రం 6.30 దాకా అంతర్ దేశీయ ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేసినట్లు శ్రీ వై.యస్. రావు తెలిపారు.

మెహెరాబాద్ నుండి మెహెర్‌నాథ్ కల్చురీతోపాటు మహారాష్ట్ర, ఉత్తరాంచల్, కర్నాటక, రాష్ట్రాలనుండి పలువురు బాబా ప్రేమికులు సూమారు 40 మంది ప్రత్యేక అతిథులుగా విచ్చేస్తున్నారని శ్రీ రావ్ తెలిపారు.

కాగా విచ్చేసే ప్రేమికులందరి కోసం జూలై 30 నుండి బస, భోజన ఏర్పాట్లు చేశామని, కార్యక్రమంలో ప్రారంభం నుండి చివరిదాకా పాల్గొని అవతారుని ఆశీశ్శులు అందుకోవల్సిందిగా అయన కోరారు.

# జీవిత-వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది.
4. వార్షిక సభ్యత్వం రూ.100/- పోస్టల్ మనీ ఆర్డర్ ద్వారా పంపవలిసింది.
6. బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

**మా అడ్రస్: ఎడిటర్,**
**మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్,**
**బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32,**
**జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087**
**ఫోన్: 99595-53218**





## బాబా సందేశం

నేటి యావత్తు మానవాళికీ అవసరమైనది ప్రేమ, దైవీ ప్రేమ అని మెహెర్‌బాబా తన ప్రవచనాలలో స్పష్టం చేశారు. దైవీ ప్రేమ స్వచ్ఛమైనది. స్వార్ధ రహితమైనది. ఇది మానవుల జీవితాల్లో వారి కర్తవ్యాన్ని గుర్తించేదిలా చేస్తుంది. మానవుల్ని రుజు మార్గంలో నిల్పుతుంది. స్వీకరించడంలో కంటే త్యాగంలోనే నిజమైన ఆనందం వుంది. సేవలు అందుకోవడంలో కంటే సేవలు అందించడంలో, అలాగే సుఖంలో వున్న వారికంటే, కష్టాల్లో వున్నవారికి చేదోడు వాదోడుగా వుండటం నిజమైన, స్వచ్ఛమైన ప్రేమకు చిహ్నం అని బాబా తన సందేశంలో పేర్కొన్నారు.

**గౌరవ సంపాదకులు**
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**
**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

## లోపలి పేజీలలో...

| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | ప్లీడర్ | 6-15 |
| 3. | మౌనంలో మెహెరాబాద్ | 16-17 |
| 4 | అప్పుడు... ఇప్పుడు... | 18-19 |
| 5. | లార్డ్ మెహెర్ | 20-25 |
| 6. | కబురు తెచ్చే కలవరం | 26-30 |
| 7. | ప్రేమ సాగరం | 31 |
| 8. | పని రాక్షసుడు | 32-33 |
| 9. | మా మాటలు | 34-35 |
| 10 | బాటసారులు | 36-37 |
| 11. | ప్రార్థనలు | 38-39 |

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**

ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# శ్రీకాకుళం బాబా సెంటర్ స్వర్ణోత్సవాలు

## 2011 ఆగస్టు 13-14 తేదీలలో

శ్రీకాకుళం బాబా సెంటర్ స్వర్ణోత్సవాలు సందర్భంగా ఆగస్టు 13 ఉదయం 9 గంటల నుంచి 14 వ తేదీ సాయంత్రం 5 గంటల దాకా పెద్దఎత్తున ప్రేమిక సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి శ్రీ రంగ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెహెర్‌బాబా సోదరుని కుమారుడు ధారా - ఆయన భార్య అమృత్ విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు.

తెలుగునాట గల బాబా సెంటర్ల నుండి బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో ఈ సమ్మేళనంలో పాల్గొనాలని శ్రీ బి. యస్. వి. ప్రసాద్‌రావు, శ్రీ పి. భాస్కరరావు, 98491-50247 సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.

# సత్వర సమాచారం కోసం

## మెబైల్ నంబరు..90308 33930

బాబా ప్రేమికులు శ్రీ సుధాకర్, మచిలీపట్నం మెబైల్ నంబరు..90308 33930 కు మీ బాబా సెంటర్‌లో నిర్వహించే కార్యక్రమాల వివరాలు తెలియజేస్తే, ఆ సమాచారాన్ని సత్వరం తన దగ్గరున్న సుమారు ఐదు వేలు పైచిలుకు బాబా ప్రేమికుల మెబైల్సుకు యస్.యం.యస్. మెసేజి పంపుతానన్నారు.

బాబా సమాచారం కోరువారు తమ మొబైల్ నంబరు తక్షణం తెలియజేయవలిసిందిగా సుధాకర్ ఒక ప్రకటలలో విజ్ఞప్తి చేశారు.

# పత్రిక రాకపోతే..,

మెహెర్‌బాబా పత్రికను ప్రతినెలా 19 లేదా 20 నెలలో హైదరాబాద్‌లో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీ నాటికి పత్రిక మీ ముంగిట వుంటుంది. ఐతే మీ అడ్రస్‌కు పోస్టులో పత్రిక 25 వ తేదీ తర్వాత కూడా రాకపోతే ఒకటి రెండు రోజులు వేచి చూసి మరో ప్రతిక కాపీ కోసం **శ్రీ యస్. మహేశ్వర్‌రావు 040- 27964050, 9441218841, శ్రీ కె.యస్.ఓంప్రకాశ్- ఫోన్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు. **ప్రతి నెలా 20వ తేదీ కల్లా** www.srimeherbaba.com **సందర్శించగలరు. మీ వార్షిక చందా సక్రమంగా చెల్లించండి. ఆ వివరాలు మీ అడ్రస్ స్లిప్‌పై స్పష్టంగా** వుంటుంది. గమనించగలరు.

❀





సంపాదకీయం

# ముగింపు పిదప..,

అవతారుని మౌన వార్షికోత్సవం విజయవంతంగా ముగిసింది.

2011 జూలై 10 నాడు బాబా ప్రేమికులందరూ చిన్నా పెద్దా మౌనంగా వున్నట్లు సమాచార భోగట్టా.

కాగా, అవతారుని అమరతిథి జనవరి 31న జరుపుకున్న దగ్గర్నుంచి రాష్ట్రంలో గల సుమారు నూరుకు పైగా గల బాబా సెంటర్లలో ప్రతి నెలా ఏదో ఒక ప్రాంతంలో ఆయా సెంటర్ల వార్షికోత్సవాలు మరి ఇతర ప్రత్యేక సందర్భాలను పురస్కరించుకుని బాబావారి ప్రత్యేక ప్రేమిక సహవాస్‌లు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి.

ప్రస్తుతం మన ముందు అనంతపురం జిల్లాలోని కదిరిలో జూలై 23న, మెహెరస్థాన్, కొవ్వూరులో జూలై 31, అలాగే, శ్రీకాకుళం సెంటర్ స్వర్ణోత్సవ వేడుకలు ఆగస్టు 13-14 తేదీలలో ఆయా సెంటర్‌ల కార్యనిర్వాహక సభ్యులు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం ముందస్తుగా పెద్ద కార్యాచరణ ప్రణాళికను నిర్వాహకులు అనుసరిస్తున్నారు. అందమైన ఆహ్వాన పత్రాలు ప్రింట్ చేయించి, వాటిని అందరికీ సకాలంలో అందేలా ఏర్పాట్లు చేశారు. అంతేకాదు వీలున్నచోట్ల పేరుపేరునా పలకరిస్తూ, తప్పక హాజరుకావాలని స్వయంగా ఆహ్వానిస్తున్నారు. ఆయా సహవాస్‌లకు వెళ్ళేందుకు పలువురు బాబా ప్రేమికులూ తమ ప్రయాణ సన్నాహాలు, మీరొస్తున్నారా? అంటూ బృంద ప్రయాణానికి తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

ఇది శుభసూచకం.

ఐతే, ఈ సహవాస్ నిర్వహణ కోసం ముందుగా ఎంతటి పటిష్ఠ కార్యాచరణ ప్రణాళిక నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారో, సహవాస్ ముగిసిన పిదప కూడా సాధించిన లక్ష్యాలను ఒకమారు వారు సమీక్షించుకోవాలి.

నిర్వహించిన ఈ కార్యక్రమం వల్ల మన సమాజంలో ఏ మేరకు ఏ వర్గానికి బాబా సందేశాలను అందించగల్గామని పునరాలోచించాలి. ఈ ప్రేమిక సహవాస్‌లు బాబా ప్రేమికులకే పరిమితం చేయకుండా వీలైనంత ఎక్కువమంది క్రొత్తవారు పాల్గొనేలా నిర్వాహకులు ప్రయత్నించాలి.

ఈ మేరకు ఎదురయ్యే లోటుపాట్లు, సాధకబాధకాలు బేరీజు వేసుకోవాలి.

ఈ విషయాలకు సహవాస్ నిర్వహణ కార్యకర్తలందరూ అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మనవి.

❀

**భగవదన్వేషకుని యదార్థ జీవితగాథ**

# ప్లీడర్

**ఆంగ్ల సంకలనం: అన్నా ఖండాలే, మెహెరాబాద్**
**తెలుగు సేత: జి. మోహన్‌రావు, విశాఖపట్నం**



## ప్లీడర్ –

ఇది వీరి వ్యావహారిక నామధేయం.

పూర్తి పేరు కై ఖుస్రూ జంషెడ్‌జీ ప్లీడర్. ప్లీడర్ అంటే వృత్తిరీత్యా వకీలు, న్యాయవాది అని చెప్పుకోవాలి. కాని మన ప్లీడర్ – ప్లీడర్ కాదు.

వీరి తండ్రి జంషెడ్ జీ.

ఆయన గొప్ప న్యాయవాది, ప్లీడర్. ఆయన బిడ్డగా ఈయన్నీ ప్లీడర్‌గానే అందరూ పిలిచేవారు.

ఆ పేరు చివరిదాకా సార్ధకమయింది. ప్లీడర్ బొంబాయిలో బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగిగా పనిచేశాడు.

ప్లీడర్ చిన్ననాటి నుండీ గొప్ప భగవదన్వేషకుడు. కేవలం 30 సంవత్సరాల వయస్సులో తనకు మోక్షం కావాలి, బ్రహ్మైక్యం సిద్ధించాలి అనే లక్ష్యంతో నలుగురు





సద్గురువులను దర్శించుకుని చివరాఖరకి 1928 జనవరిలో మెహెర్ బాబాను దర్శించుకున్నాడు.

దాదాపుగా ఆనాటి నుండీ మెహెర్ బాబా ఆదేశాలు పాటించాడు.

మెహెర్ బాబా ప్రవచనాలను తు.చ. తప్పక అమలు చేశాడు.

62 సంవత్సరాల వయస్సులో 1960 ఫిబ్రవరి 26న మెహెర్ బాబా సమక్షంలోనే దివ్యకాంతి పుంజం దర్శించుకున్నాడు.

ఈతని సమాధి దిగువ మెహెరాబాద్‌లో వుంది.

1920వ దశకం నాటి తొలితరం మండలి సభ్యుడు ప్లీడర్ గురించి, ఆయన అవతారుని ఆదేశాలు అమలుచేసిన వైనం, నేటి తరం బాబా ప్రేమికులు తప్పక తెలుసుకోవాలి.

ఇదొక అరుదైన సమాచారం.

విశాఖపట్నంలో వుంటున్న శ్రీ ఎన్. మోహన్‌రావు సుమారు ఏడాది క్రితం ప్రచురణార్ధం పరిశీలనకై మాకు పంపారు.

ఇంగ్లీషులో వున్న TEARS OF JOY గ్రంధం నుండి ఈ వ్యాస సమాచారాన్ని సేకరించామని తెలిపారు. ఈ పుస్తకాన్ని శ్రీ అన్నా ఖండాలే, మెహెరాబాద్, సంకలనం చేశారు.

ఒరిజినల్ ఇంగ్లీషు అచ్చు ప్రతిలోనే 20 పేజీలున్న ప్లీడర్ గారి సమాచారాన్ని జూలై 2011 సంచిక నుండి ధారావాహిక సీరియల్‌గా ప్రచురించనున్నాం. ఈ సంచిక నుండి మరో మూడు, నాలుగు సంచికలలో వరుసగా ఈ శీర్షిక కొనసాగే అవకాశం వుంది. ప్లీడర్ గురించి చదవండి. సమాచారం భద్రపరచుకోవలిసింది.

**మీ సూచనలు – స్పందన:–**

krishnanandm@yahoo.com / malladisukku@gmail.com / 09959553218 కు తెలియజేయగలరు. **– ఎడిటర్.**

ABSOLUTE HONESTY IS ESSENTIAL IN ONE'S SEARCH FOR GOD (TRUTH). THE SUBTLETIES OF THE PATH ARE FINER THAN A HAIR. THE LEAST HYPOCRISY BECOMES A WAVE THAT WASHES ONE OFF THE PATH **- Meher Baba.**

**భగవంతుని కోసం అన్వేషించే వారికి నిజాయితీ, సచ్ఛీలత అత్యంత ప్రధానమైనవి. వారిలో కుటిలత్వం ఈషణ్మాత్రం వుండరాదు. ఏ మాత్రం కపట వేషాలు వేసినా, భగవదన్వేషణ మార్గం పూర్తిగా తుడిచి పెట్టుకుపోతుంది.**
**– మెహెర్ బాబా**

కైఖుస్రూ జంషెడ్‌జీ ప్లీడర్ – ఇతను మెహెర్‌బాబాకు అత్యంత ప్రియమైన మండలి సభ్యుడు. అందరూ ప్లీడర్ అని పిలిచేవారు. ఈయన తండ్రి  పేరు జంషెడ్‌జీ ప్లీడర్. తల్లి – వీరా బాయ్‌జీ. ఐదుగురు సంతానం గల వీరికి రెండవ కుమారుడుగా ప్లీడర్ 1898లో జన్మించాడు. తండ్రి వృత్తి రీత్యా వకీలు (ప్లీడర్).  ఐతే, చిన్న తనంలోనే తండ్రి చనిపోయాడు.  తల్లి వీరా బాయ్ ఎంతో కష్టపడి ఐదుగురి పిల్లల్ని పెంచి పెద్దవారిని చేసింది. కానీ, ఐదుగురి పిల్లల్లో ఓ యిద్దరు చిన్న వయస్సులోనే చనిపోయారు. ఒకనికి మతి భ్రమించింది. మరొకడు  ఏదో సంపాదనా పరుడయ్యాడనుకుంటే, అతనూ అనారోగ్యంతో చిన్న వయస్సులోనే తనువు చాలించాడు. ఇకపోతే మన ప్లీడర్ ఆరవ తరగతి దాకా ఎలాగో చదివి, ఎన్నో రకాల చిన్నా చితకా ఉద్యోగాలు చేసుకుని పొట్ట పోషించుకుంటూ... బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్యాషియర్‌గా స్థిరపడ్డాడు. చిన్నతనం నుండీ ప్లీడర్‌కు దైవభక్తి మెండుగా వుండేది. తెల్లవారుఝామున నాలుగు గంటలకే నిద్రలేచి దైవ ప్రార్థనలు చేసుకునేవాడు. ముంబాయిలో నౌకరీ చేసుకుంటుండగా సాయంత్రం పూట  చౌపతి సముద్రతీరంలో ఏర్పాటు చేసే సాధువుల ఆధ్యాత్మిక ప్రసంగ వేదికల దగ్గరకి ఉత్సాహంగా వెళ్ళేవాడు. అతనిలో ఏదో ఆందోళన, తపన ఉండేది. అది భగవంతుడిని చేరుకోవాలనీ, ముక్తి పొందాలనే కోర్కె విపరీతంగా వుండేది.

ఈ సమయంలోనే 'స్వామి రామతీర్థ యోగసాధన' అనే పుస్తకం చదవడం ద్వారా ముక్తి సాధించాలంటే ఒక 'సద్గురువు'  లేదా ఏదేని  గురువు సహాయం తప్పనిసరి   అని తెలుసుకున్నాడు. ఈ ఆలోచనలతో వుండగానే ఎందరో సాధు సన్యాసులను కలుసుకున్నాడు. ఎన్నో తీర్థ యాత్రలు చేశాడు.

సద్గురువులు బాబాజాన్, ఉపాసనీ మహారాజ్, నారాయణ్ మహారాజ్, మెహెర్‌బాబాలను దర్శించుకున్నాడు. ప్లీడర్ మెహెర్‌బాబాను తొలిసారిగా 1928లో మెహెరాబాద్‌లో దర్శించుకున్నాడు. మెహెరాబాద్‌లో బాబాతో ఉండటానికి బాబా అనుమతి కోరితే, ఇప్పుడు కాదని – బాబా సున్నితంగా అనుమతి నిరాకరించారు. దాంతో ప్లీడర్ ముంబాయికి తిరిగి వెళ్ళిపోయాడు. ఆ దరిమిలా పలుమార్లు మెహెర్ బాబాను, బాబాజాన్, నారాయణ్ మహారాజ్, ఉపాసనీ మహారాజ్‌లను దర్శించుకున్నాడు. ఒక సందర్భంగా నారాయణ్ మహారాజ్‌తో, స్వామీ నాకీ జన్మలో గురువు దొరుకుతాడా? అని ప్లీడర్ విచారిస్తాడు. దానికి, తప్పకుండా త్వరలోనే నీకు గురువు లభిస్తాడని నారాయణ్ మహారాజ్ ధైర్యం చెప్పాడు. ఆ తర్వాత బాబాజాన్‌ను కలిసినప్పుడు త్వరలోనే అల్లా నీ భవ బంధాలు తెంచివేస్తాడని బాబాజాన్ మొదటి సారిగా నోరు విప్పి ప్లీడర్‌తో మాట్లాడింది. ఆశీర్వదించింది.

బాబాజాన్ దగ్గర్నుండి తిరిగి మెహెర్‌బాబా దర్శనార్థం వెళ్ళాడు. ఈ దఫా ఇతనితోపాటు సేవక్ కొత్వాల్, మినూ పోహోవాలా అనే మరో ఇద్దరు బాబా ప్రేమికులతో కలిసి





వెళ్ళాడు. ఈ ముగ్గుర్నీ మెహెరాబాద్‌లో కొద్దిరోజులుండమన్నారు. బాబా ఆశ్రమం, మండలివారి పనితీరు పరిశీలించమని అన్నారు. ఆ మర్నాడు ప్లీడర్‌ను ఎగువ మెహెరాబాద్‌కి రమ్మనమని బాబా కబురు చేశారు. ప్లీడర్‌ను చూస్తూనే – గత కొన్నాళ్ళుగా ఇక్కడకు వస్తున్నావ్. నీవు ఇక్కడకు రావడం ఇది ఏడవసారి. నీవు దేని కోసం  ఇక్కడకు వస్తున్నావ్? నీకేం కావాలి? ఏమి ఆశిస్తున్నావ్? అని బాబా ప్లీడర్‌ని ప్రశ్నించారు. ఏమాత్రం తడుముకోకుండా బాబా–నాకు భగవంతుని దర్శనం కావాలి. నేను సాధించగలనా? అని అడిగాడు.

"To do so you must catch hold of  a Guru" -

ఓ అలాగా.... నీకు భగవదర్శనం కావాలి అంటే, నీకు ఒక గురువు సహాయం తప్పనిసరి అని బాబా అన్నారు.

ఈ మాటలు బాబా సంజ్ఞల ద్వారా తెలుసుకోగానే, తాను ఎంతో కాలంగా వెదుకుతున్న ఆ 'గురువు' తనకు లభించాడని, ఆనందంతో బాబావారి పాదపద్మాలపై పడిపోయాడు. మెహెర్‌బాబాను తన గురువుగా భావిస్తున్నానని వినయంగా బాబాతో అన్నాడు.

ఐతే ప్రపంచంలో అన్నింటికంటే కష్టమైంది ఏమంటే గురువు పాదాల దగ్గర సర్వస్వం అర్పించడమే అని,  బాబా ప్లీడర్‌ను హెచ్చరించారు. ఇందుకు ఎంతో ధైర్యం, సాహసం అవసరమౌతుంది. ఎన్నో అవాంఛనీయ సంఘటనలు, అనిర్వచనీయమైన కష్టాలు ఎదురౌతాయని, బాబా ప్లీడర్‌ను హెచ్చరించారు.

"Surrendering at the feet of a Guru is the most difficult thing in the world to undertake. To do so one has to possess unimaginable courage and undergo untold hardships". – Meher Baba.

వీటన్నింటికీ సిద్ధపడే తాను ముందుకొచ్చానని ప్లీడర్ ప్రకటించాడు.

ఈ ప్రపంచంలో తనకు భార్యా పిల్లలు, కుటుంబ బాధ్యతలంటూ భవబంధాలు ఏవీ లేవనీ, తాను సర్వస్వతంత్రుడినని బాబాతో  చెప్పాడు. ఐనా  కూడా..నీవు నీ ఇంటికి వెళ్ళి, నీ నిర్ణయం మీ వాళ్ళందరితో చెప్పి, అన్ని ఏర్పాట్లు చేసుకుని, తృప్తిగా అన్ని పనులూ చక్క పెట్టుకుని, అప్పుడు మెహెరాబాద్‌కు రమ్మనమని ప్లీడర్‌ని బాబా తిరిగి పంపారు.

ఆ మాదిరిగా ముంబాయికి వెళ్ళి, తల్లికీ, ఇతర బంధువులందరికీ తన నిర్ణయం చెప్పి, మరి చిన్న చిన్న విషయాలన్నింటినీ సర్ధిచెప్పుకుని, ఓ వారంలోపుగానే  ప్లీడర్ మెహెరాబాద్‌కు తిరిగి వచ్చాడు. అప్పట్లో మెహెర్‌బాబా తన ఆశ్రమాన్ని మెహెరాబాద్ నుండి టోకాకి మార్చిన తొలిరోజులు – జూన్  1928.

అలా వచ్చిన ప్లీడర్‌కు టోకా ఆశ్రమంలోని స్కూలు పిల్లలకు పాఠాలు చెప్పే పనిని అప్పగించారు. ఆ తర్వాత కొన్ని రోజులకు ప్లీడర్‌ను పిలిచి ఆశ్రమంలోని పాయఖానాలు

శుభ్రపరిచే పనిని చేపట్టమని అన్నారు. అది కుదరని పక్షంలో ...ఏడు నెలలు కేవలం మంచినీళ్ళు త్రాగుతూ ఉపవాసం వుండాలని ఆదేశించారు. ఈ రెంటిలో ఏదో ఒకటి నీవే నిర్ణయించుకోమని బాబా ప్లీడరుకు అవకాశం ఇచ్చారు.

ప్లీడర్ ఉపవాసం పాటించేందుకే మొగ్గు చూపాడు. ఐతే, స్వీపర్‌గా పనిచేస్తేనే బాగుంటుందని బాబా అతనికి సూచించారు. అంతర్గతంగా వున్న మీలోని మలినాల్ని శుభ్రపరిచే కార్యక్రమం సద్గురువులు-మేం చేస్తాం. బహిర్గతంగా పాయఖానాలు శుభ్రపరచే పనిని నీవు చేపట్టు అని అంటూ, నీకు ఏది ఇష్టమయితే దాన్నే అనుసరించమని బాబా తిరిగి ఆతనితో అన్నారు.

సరైన పని ఒకటి త్వరలో ఇస్తాననీ అన్నారు.

1928 సెప్టెంబరు నెలలో ఆ గ్రామ పెద్ద, పటేల్, గ్రామంలో వర్షాలు లేవని, దుర్భిక్షం తాండవిస్తోందని వర్షం కురిపించాలని బాబాతో వేడుకున్నాడు. సరే-నీవు ఇంటికి వెళ్ళు-అని బాబా పటేల్‌తో అన్నారు. ఆ మర్నాడు వరుసగా నాలుగు రోజులు తీవ్ర వర్షం కురిసింది. నదులు పొంగి పొర్లాయి. వరదలు వచ్చాయి. దాంతో స్థానిక గ్రామస్థులు వర్షాలు ఆగిపోయేలా చేయమని బాబాను తిరిగి కోరారు. బాబా సరేనన్నారు. ఈ సమయంలో బాబా ప్లీడర్‌ను పిలిచి వర్షాలు ఆగిపోయేలా దేవుడిని ప్రార్థించమని ఆదేశించారు. ఆ రోజు అర్థరాత్రి 2 గంటల సమయంలో బాబా తన పరివారంతో టోకా నదికి వెళ్ళి, బాబా తన పాదాలు నదిలో నీటిలో కొద్దిసేపు వుంచారు.

క్రమంగా వానలు-వరదలు తగ్గుముఖం పట్టాయి.

1928 డిశంబరులో టోకా ఆశ్రమం మూసివేశారు. అందరూ మెహెరాబాద్‌కు తిరిగి వచ్చేశారు.

1929 జనవరి 15న బాబా ఆదేశాల మేరకు ప్లీడర్ మరో 18 మంది మెహెరాబాద్‌ను విడిచి, ఓ 12 రోజులపాటు పలు ప్రదేశాలు - కారత్, రావల్‌గాం, దిక్ సాన్ అనే గ్రామాలలో పర్యటించారు. ఆ దరిమిలా ప్లీడర్‌ను బొంబాయికి వెళ్ళమని బాబా ఆదేశించారు.

సెప్టెంబర్ 1929 కంటే ముందు, అంటే ... బాబా పర్షియా దేశ పర్యటనకంటే ముందు, బాబా బొంబాయిలో కొన్ని రోజులు బస చేశారు.

ఈ సమయంలో బొంబాయిలో ప్లీడర్ బాబాను కలిసాడు.

బాబా అతడిని చూస్తూనే, ఏమయింది నీకు, అలాగున్నావ్? కళ్ళు పీక్కుపోయి, గుంటలు పడ్డాయి. ఆరోగ్యం ఎలా వుంది? కారణం ఏమిటి ? అని ప్రేమగా ప్లీడర్‌ను బాబా పలకరించారు.

ఇదంతా నీవల్లనే బాబా అని ప్లీడర్ అన్నాడు.

నేను నీ ఆశ్రమానికి వచ్చాను.





ముక్తి కావాలని ఆశించాను. ఈ కోరిక ఇంకా తీరనేలేదని బాబాతో అన్నాడు.

నీకు మోక్షం తప్పక అభిస్తుంది అని బాబా హామీ ఇచ్చారు.

Baba assured him,

"You are destined for it". అని అన్నా రు.

అలా అంటూనే..... ప్లీడర్‌తో బాబా ఇంకా ఇలా అన్నారు.

మోక్షం-బ్రహ్మైక్యం ఇది కదా నీవు కోరుకునేది.

ఈ విషయమై బాబా మరింత స్పష్టంగా వివరిస్తూ ఇలా అన్నారు.

- బ్రహ్మైకం సాధించడానికి మునుపే, మాయ అనే తెర తొలగిపోయి, మనస్సు నశించి పోవాలి.

మాయ అనే తెర వల్లనే ప్రతి వానిలోనూ, స్థూల-సూక్ష్మ దేహాలతో మనస్సు నిరంతరం పనిచేస్తూ వుంది. ఈ తెర తొలగినప్పుడు స్థూల, సూక్ష్మ దేహాలు విడివడతాయి. దానివల్ల సూక్ష్మ దేహంతో అనేక అంతర్గత విషయాలను ఎంతో స్పష్టంగా, స్థూల దేహంతో చూసినంతగా చూడ వీలు కలుగుతుంది.

మాయ తెరను తొలగించు కోవాలి. ఇది ఎంత పలుచగా వుంటుందో అంత గట్టిదీను. దీన్ని ఛేదించడం అంత సుళువైందేమీ కాదు. సద్గురువు సహాయం వుంటేనే ఈ తెర క్షణకాలంలో తొలగిపోతుంది. ఈ తెర తొలగిపోయిన ఉత్తర క్షణం నుండీ, చైతన్య వంతమైన ఆత్మ మొదటి భూమిక లోనికి ప్రవేశిస్తుంది.

పంజరంలోని చిలుకను బయటకు వదిలితే, ఒక్క క్షణంలో గాల్లోకి రయ్‌మని దూసుకుపోతుంది. తిరిగి పంజరం ముఖం చూడదు కదా.

అదేమాదిరి, మాయ తెర తొలగిన వాని పరిస్థితి కూడా సరిగ్గా అలాగే వుంటుంది. స్వేచ్ఛా విహంగంలా, అన్నింటినీ స్పష్టంగా చూడగల్గుతాడు.

ఐతే, సద్గురువు సహాయంతో కాకుండా, స్వయంశక్తితో కానీ, మరి ఇతర యోగులు, సాధుసజ్జనుల సహాయంతో కూడా సాధకుడు మొదటి భూమికను చేరగలడు. కానీ వీరికి ఆ దరిమిలా మొదటి భూమిక తర్వాత తదుపరి ఆధ్యాత్మిక పురోభివృద్ధి వుండదు.

సాధకుడు సంపూర్ణంగా సంసిద్ధుడయ్యాకనే సద్గురువు సాధకుని మాయ తెరను తొలగిస్తాడు. అంతేకాదు అతని జీవిత లక్ష్యమైన బ్రహ్మైక్యాన్ని ప్రసాదిస్తాడు. సాధకుని లక్ష్యం, గమ్యం అవలీలగా చేరుకుంటాడు.

సద్గురువు మాత్రమే ఒక సాధకుడిని 'మాయ' అనే పంజరం నుండి బయటపడవేయగలడు. ఇది మరెవ్వరివల్లా సాధ్యం కాదని-మెహెర్‌బాబా స్పష్టంగా చెప్పారు.

అయితే ఇందుకు ఆధ్యాత్మిక సాధకునికి ప్రధానంగా మూడు లక్షణాలు వుండాలన్నారు.

1) Longing: ఎదురుచూపు

2) Patience: ఓర్పు, సహనం

3) Rock LIke Faith : గట్టి నమ్మకం

**ఎదురుచూపు**: తగిన సమయం కోసం ఎదురుచూడకుండా సాధకుడు ఏమీ సాధించలేడు. సాధకుడు అవిశ్రాంతంగా వుండొచ్చు. అయినా, సరైన సమయం కోసం వేచి వుండాల్సిందే. ఉదాహరణకు– తేలు కుట్టిన వాని విషయం తీసుకుందాం. తేలుకుట్టిన వాడు ఆ మంట నుండి బయటపడటానికి, తేలు కుట్టిన బాధ, ఆ మంట వున్నంతసేపు తిండీ తిప్పలూ అన్నీ మరచిపోతాడు. అతని దృష్టంతా తేలుకట్టిన నొప్పి నుంచి ఎలా తప్పించుకోవాలన్న దానిమీదే కేంద్రీకరించుకుని వుంటుంది.

అదే మాదిరిగా భగవంతుని కోసం, దేవునితో ఐక్యం కోసం, ఎదురుచూపులు తప్పవు. సాధకునికి మరో ఆలోచన వుండరాదు. ఈరోజు, ఈ క్షణంలోనే, భగవంతుడిని చేరాలనే తపన ఉండాలి. ఇది తప్పించి అతని మనస్సు, హృదయం మరొకటి ఆలోచించ రాదు. ఈ నిరీక్షణలో ఎన్ని సంవత్సరాలు గడిచినా ఓర్పు నశించ కూడదు. ఎంతకాలమైనా ఓర్పుతో నిదానంగా భగవంతుని కోసం ఎదురుచూడాల్సిందే.

తొలి నాళ్ళలో భగవద్దర్శనం లభిస్తోందనే ఆనందం ఉరకలేస్తూ వుంటుంది. కాల క్రమేణా ఈ ఉత్సాహం నీరుకారిపోవచ్చు. ఇది సరైనది కాదు. భగవద్దర్శనం లభించేవరకూ సాధకుడు ఓర్పుతో, సహనంతో ఎదురుచూడాలి. భగవంతుని దర్శన భాగ్యం కోసం పరితపించాలి.

ఒక్కో సందర్భంలో సద్గురువే కావాలని వల వేసి పట్టుకుని, తిరిగి వదిలిపెట్టేస్తాడు.

నేను కూడా అలాగే చేశాను.

ఐతే తెలివైన సాధకుడు మాత్రం తన గురువు నుంచి ఏమీ ఆశించకుండా, దూషణ ఛీత్కారాలను సమానంగా మౌనంగా స్వీకరించేందుకే సిద్ధంగా వుంటాడు.

తెలివి తక్కువదద్దమ్మ మాత్రం అవిశ్రాంతంగా, ఏదో తపనతో వుంటాడు. చీటికీ మాటికీ యాగీ చేస్తాడు.

సద్గురువులు సాధకుల్ని వంచించే ప్రయత్నాలు చేసినా, క్రమేణా అతని ఆధ్యాత్మిక ప్రగతికి ఎంతగానో సహాయపడతారు.

సద్గురువులు ఎప్పుడూ ఇలాగే చేస్తారు.

ఇది వారి నైజం.

ఇది వారి విధానం అని మెహెర్‌బాబా స్పష్టంగా వివరించారు.

ఈ మార్గాన్ని దాటడమంటే ఓ పెద్ద టగ్–ఆఫ్–వార్ (ఎదురు బదురు లాగులాట) లాంటిది.

ఒక పక్షి పంజరంలో చిక్కుకుంటే ఎగిరిపోవడానికి తన రెక్కలు టపటప కొట్టుకోదు. తగిన సమయం కోసం తప్పించుకుని ఎగిరిపోవడానికి వేచి చూస్తుంది.

అనుభవం లేని పక్షి అయితే రెక్కలు విరుచుకుని తనకు తానుగా గాయాలు చేసుకుంటుంది.







హఫీజు తన గురువు కృప పొందడానికి 40 సంవత్సరాలు ఎదురు చూస్తూ వున్నాడు.

ఆముదాన్ని నేలపై ఒలకబోస్తే ఎలా నింపాదిగా ముందుకు సాగుతూపోతుందో ఆ మాదిరిగా నీ సంకల్పం – స్థిర నిర్ణయం – లక్ష్యసాధన వైపు ముందుకు సాగేలా వుండాలి.

ప్లీడర్‌ను ఇతర సాధు–సజ్జనుల సాంగత్యాన్ని కోరి, వారివద్దకు వెళ్ళే ధోరణిని విడనాడమన్నారు.

చక్రవర్తి వంటి వాడు సద్గురువు అని ఉదహరిస్తూ బాబా ఆతనితో ఇలా అన్నారు.

కోటలో వున్న చక్రవర్తిని ఆశ్రయించు. కానీ, కోట బయట కాపలాగా ఉండే గేట్ కీపర్‌లు, వాచ్‌మెన్‌లను వద్దని, బాబా చమత్కరించారు.

ఏదైనా సహాయం చేయవలసివస్తే చక్రవర్తి మాత్రమే నిస్సంకోచంగా సహాయం చేయగలడు. అంతేకానీ, అతని సేవకులు, మంత్రులు, సెక్రటరీలు కాదు సుమా! అన్నారు.

నీవు నేరుగా చక్రవర్తితో భేటీ అయ్యాక అతని సేవకులతో స్నేహంగా వుండి, వారితో మంచిగా మెలుగుతూ నీపని జరపుకోవల్సిన అవసరం ఏముంది? అని బాబా ప్రశ్నించారు.

నీవు ఆ చక్రవర్తి స్నేహాన్ని అంటిపెట్టుకుని వుండు. చనిపోయే వేళ వరకూ చక్రవర్తి స్నేహ హస్తాన్ని వదలొద్దు అని బాబా సలహా ఇచ్చారు.

సద్గురువు సంపూర్ణ జ్ఞాని.

అతని సహచర్యంలో అందరినీ, అన్నింటినీ మైమరచి పోవాలి.

పాత అలవాట్లు ఏమైనా వున్నా వాటిని మరచిపోవాలన్నారు. ధ్యానంలో వుండటం, దేముడి నామం స్మరిస్తుండటం, ఇత్యాదులన్నీ ఆపివేయమన్నారు. వీటివల్ల ఏమవుతుందంటే నీవు సమాధి స్థితిని చేరగల్గుతావేమో కానీ, భగవదైక్య సాధన మాత్రం సాధ్యపడదు అని బాబా వివరించారు.

అలాకాకుండా, సద్గురువు ఇచ్చుకే అంకితమై, ఆయనపైనే మనస్సును లగ్నంచేసి, ఓ భగవంతుడా నీ దర్శనం ఎప్పుడు లభిస్తుందా అని 24 గంటలూ ఎదురు చూపులతో గడపాలి. ఈ ఎదురుచూపు ఎంత తీవ్రంగా వుంటే అంత త్వరగా భగవంతుని సహాయం అంత త్వరగా లభిస్తుంది.

ఇతరులకు సహాయపడటం చాలా మంచిది.

ఐతే సద్గురువు సూచనల మేరకే ఎవరికైనా సహాయం చేయడం అత్యుత్తమం.

దొంగ సాధువులు, గురువులకు సేవలు చేయడం ద్వారా మురికికూపంలోకి నెట్టబడతావ్

అని బాబా హెచ్చరించారు. అలాంటి కపట సన్యాసుల నడుమ దిక్కుతోచని స్థితిలో వుండాల్సి వుంటుంది. దొంగ–కపట సన్యాసులు వల్ల ఒరిగేది ఏమీ వుండదు. ఒకటి, రెండు భూమికల్లో వుండే కపట సాధువులు, ఐదు–ఆరు భూమికల్లోని 'వాలీ – పీర్' లు వారి కంటి చూపుతోనే నిన్ను కొంతమేర ఉన్నత స్థితికి తీసుకెళ్ళగలరు. కానీ అది సహజ సిద్ధమైన ఉన్నతస్థితి మాత్రం కాదు. ఎందువల్లనంటే వీరు సహజ సిద్ధమైన ఉచ్ఛ స్థితిలో వున్న వారు కాదు కాబట్టి.

ఇలాంటివారి వలలో చిక్కిన సాధకులను సద్గురువులు కూడా ఏమీ సహాయపడలేరు.

కాబట్టి సద్గురువునే నమ్ముకో. అతడినే ఆశ్రయించు. ఐదారు భూమికల్లో వున్న సాధు సజ్జనులు వల్ల లాభం శూన్యం అని బాబా ప్రకటించారు. సద్గురువును మాత్రమే ఆశ్రయించు. సద్గురువునే కడదాకా అంటిపెట్టుకుని వుండు.

నేను ప్రతిఒక్కరిలో వున్నాను.

నన్ను అనుసరించు. సృష్టిమూలాలను నీవు అందుకోగల్గుతావు. ఆ తర్వాత నీవు మరెక్కడికీ వెళ్ళవల్సిన పని వుండదు. సద్గురువును పొందగలిగే అదృష్టం నీకు లభించినప్పుడు, నీవు ఆయన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలిపెట్టవద్దు.

బాబా ఇంకా ఇలా చెప్పారు:

మంచినీటి కోసం బావిని త్రవ్వాల్సివస్తే, ఎంత లోతుగానైనా నీళ్ళు పడేదాకా ఒకేచోట త్రవ్వాలి. కానీ, కొద్ది లోతు తవ్వి, అక్కడ నీళ్ళు పడలేదని మరోచోట, మరోచోట అంటూ రెండడుగులు, మూడడుగులు గోతులు త్రవ్వుతూ వెళితే ప్రతిసారీ నిరాశే ఎదురౌతుందన్నారు. స్థలం మార్చుకుంటూ పోతే బావిలో నీళ్ళు ఎప్పటికీ పడవు. కొద్దిపాటిగా త్రవ్వి వదిలేస్తే మురికినీరు మాత్రం లభిస్తుంది.

కాబట్టి ఓర్పుతో, శ్రమకోర్చి, నిలకడగా ఒకేచోట దృష్టి కేంద్రీకరించి, త్రవ్వగా, త్రవ్వగా ఎప్పటికైనా నీకు తప్పక స్వచ్ఛమైన మంచినీరు లభిస్తుంది.

ఆధ్యాత్మిక మార్గం సులువైంది కాదు. ఈ మార్గంలో నీవు ప్రవేశిస్తే ఆనందం అమితంగా దొరకదు. అందువల్ల ఈ మార్గాన్ని ఎంచుకొనే ముందర నీవు ఏడు సార్లు ఆలోచించుకో. నీవు భగవంతుని దరి చేరాలని ఆశిస్తే నీ తండ్రి, తల్లి, యావత్తు ప్రపంచాన్ని త్యజించాలి. ప్రతి చిన్న విషయాన్ని భగవంతుని కృపకే వదిలేయాలి.

కాబట్టి బాగా ఆలోచించుకుని అడుగు ముందుకు వేయి.

నీకు కుదరదని భావించిన పక్షంలో హాయిగా ప్రాపంచిక విషయాలపై, నీ విధుల నిర్వహణపై కేంద్రీకరించు.

ఒకసారి ఈ దారిని పడ్డావా ఈ ప్రపంచంలో దేని గురించీ చింతించకు.

నీ తల్లితండ్రులను ఎవరు చూసుకుంటారు? నీ ఉద్యోగం సంగతేమిటి? నీ గురించి ఈ సమాజంలో ఏమనుకుంటారు? ఈ ఆలోచనలన్నీ శుద్ధ దండగ. ఒకవేళ





నీవు చనిపోతే నీవాళ్ళందరినీ ఎవరు చూసుకుంటారు? ఈ ఆలోచనలు కట్టిపెట్టు.

భగవంతుడే అందరినీ సంరక్షిస్తాడు. ఆయన సర్వ కాల సర్వావస్థలయందు అందరి యోగ క్షేమాలు చూస్తాడు.

భగవంతుని ప్రేమికునిగా మారే ప్రయత్నం చేయి. భగవంతుడిని ప్రేమించడానికి అలవాటుపడితే నీవు ప్రేమ పిచ్చివాడివి అయిపోతావు. భగవంతుడిని ఆరాధించి, ప్రేమించేవాడికి ఈ ప్రపంచంతో సంబంధం వుండదు. అతను తన జీవితాన్నే లక్ష్యపెట్టడు. అతను ప్రత్యేకంగా వుంటాడు. ఈ ప్రాపంచిక విషయాలతో అతనికి ఏమాత్రం సంబంధం వుండదు.

**చివరిగా మెహెర్‌బాబా అక్షరఫలకంపై వ్యాఖ్యానిస్తూ:-**

అన్ని నదులూ నాలో ప్రవహిస్తున్నాయి. నేను మహా సముద్రుడను.

అటు ఇటు చూడటం మానివేసి సముద్రుడికేసి చూడు.

నాపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా మీరు మీరుగా సముద్రమంత గంభీరంగా తయారవుతారు. సముద్రంకేసి చూడటమంటే, నా ఇచ్ఛను అన్ని వేళలా పాటించడమే అని ప్రకటించి మెహెర్‌బాబా తన ప్రవచనం ముగించారు.

బాబావారి ఈ ప్రవచనాలు విని ప్లీడరు సంపూర్ణంగా అవతారుని వైపు ఆకర్షింపబడ్డాడు.

**(సశేషం)**

# మెహెరాబాద్‌లో ప్రాక్‌పశ్చిమ స్వర్ణోత్సవాలు

## నవంబరు 2012లో

2012 నవంబరులో మెహెరాబాద్‌లో East West Gathering 50th Anniversary నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచార భోగట్టా. 1962లో పూనేలో మెహెర్‌బాబా ప్రాక్‌పశ్చిమ సమావేశాలు నిర్వహించిన సంగతి బాబా ప్రేమికులకు తెలుసు. ఈ సమావేశాలు జరిగి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా, ఆనాటి మధుర స్మృతులు స్మరించుకునేలా, 2012 నవంబరు 1నుండి 4 వరకూ ఓ నాలుగు రోజులపాటు ఈ సంబరాలు నిర్వహించనున్నారు. 1962 **East West Gathering**లో పాల్గొన్న బాబా ప్రేమికులు ఈ కార్యక్రమాల్లో ప్రత్యేకంగా పాల్గొని తమ అనుభవాలు వివరించాలని, ఒకవేళ వారు స్వయంగా పాల్గొనలేని పక్షంలో తమ తాలూకా వివరాలను రాసి పంపాలని, వాటిని ఒక పుస్తక రూపంలో ప్రచురించ తలపెట్టినట్లు తెలిపారు. భజనలు, ప్రసంగాలు, ఫిల్ము ప్రదర్శనలతో పలు విశేష సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు, వీటిలో పాల్గొనగోరు ఆసక్తిగల బాబా ప్రేమికులు తమ వివరాలను శ్రీగోకర్ణం శ్రీవాత్సవ, మెహెరాబాద్ హిల్సులైబ్రరీ,మెహెరాబాద్, ఫోన్–0241–2548473 పంప కోరుతున్నారు.

# మౌనంలో మెహెరాబాద్



అవతారుని మౌన వార్షికోత్సవం సందర్భంగా జూలై 9 నాటికే బాబా ప్రేమికులు సుమారు 3 వేల మంది మెహెరాబాద్‌కు చేరుకున్నారు. అలా వచ్చిన వారిలో ఎక్కువమంది జూలై 13 దాకా మెహెరాబాద్‌లో వుండేలా వచ్చారు. జూలై 12 సాయంత్రం ధుని కార్యక్రమం కూడా చూసుకెళ్దామన్నది వారి ఆలోచన. ఇది ఇలా వుండగా సుమారు సగ భాగం జూలై 11న తిరిగి వారి వారి పట్టణాలకు తిరుగు ముఖం పట్టారు. ఆంధ్రా రెస్టు హౌసు లో ఓ 200 మంది, యం.పి.ఆర్‌లో మరో 200 మంది పైగా బస చేసారు. కాగా అధికశాతం డి–హాస్టల్లో వున్నారు. ఇలా వచ్చిన ప్రేమికులలో ఈ దఫా తెలుగు వారు, మహిళలు అధికంగా వున్నారు. జూలై 9, 10 తేదీలలో సాయంత్రం చల్లగా, చిరు జల్లులతో చాలా ప్రశాంతంగా వుంది. ఈ రెండు రోజుల్లో బాబావారి ప్రార్ధనలలో పాల్గొనడానికై ఉదయం 7 గంటలకు, అలాగే సాయంత్రం 7 గంటల కంటే ముందుగా బాబా ప్రేమికులందరూ సమాధి ప్రాంగణంలో హాజరవుతుండటంలో, ఓ పండుగ వాతావరణం అలుముకుంది. జూలై 10నాడు బాబా ప్రేమికులందరూ చిన్నా–పెద్ద అందరూ మౌనంగా వున్నారు. బాబా సమాధి లోపల కెమేరాలు, మెబైల్ ఫోన్‌లు వాడవద్దని బోర్డులు పెట్టారు. అయినా సమాధి లోపల బాబా దర్శనానికి వెళ్ళిన ఒకరిద్దరి జేబుల్లోని మెబైల్ రింగయ్యేసరికి వారిపై దగ్గర్లోని వాలంటీర్లు కస్సు మన్నారు. కనీసం బాబా దర్శన సమయంలో, ఆ రెండు క్షణాలు మెబైల్ కట్టేసుకోలేకపోవడం క్షమార్హులు కాదేమో.

ఐతే మరో విశేషం ఏమంటే, జూలై 10 ఆదివారమయింది. దాంతో ప్రతి ఆదివారం సెలవు దినం మాదిరిగానే ఎగువ మెహెరాబాద్‌లోని కొండపైన వున్న లైబ్రరీ, మ్యూజియం రెండూ మూసివేసే వున్నాయి. ఎందరో బాబా ప్రేమికులు ఆదివారమైనా మెహెరాబాద్ వస్తున్నారు కాబట్టి, అందునా అవతారుని మౌన వార్షికోత్సవం కాబట్టి, లైబ్రరీని బాబా ప్రేమికుల సౌకర్యార్ధం తెరచి వుంచవలిసిందని పలువురు అభిప్రాయపడ్డారు.

ఇది ఇలా వుంటే, అవతారుని అమరతిధికి బాబా ప్రేమికులందరినీ, యావన్మంది ప్రజానీకాన్ని ప్రత్యేక ఆహ్వాన పత్రాలతో బాబా ట్రస్టు ఆహ్వానిస్తుంది. కానీ, మౌన వార్షికోత్సవానికి ఎవరూ ఆహ్వానించక పోయనా అనేకమంది ఇక్కడకు వస్తున్నారు. అలా వచ్చినవారికి ఆహ్వానం లేకపోయినా విచ్చేసిన వారికుండేలాగానే ఇక్కడ ఏర్పాట్లు





వుంటున్నాయి. ఇది తెలుగువారు బాగా ఆలోచించుకోవాలని, విజయనగరం బాబా సెంటర్ పూర్వ అధ్యక్షులు శ్రీ సి.వై. చింతామణి తన మనస్సులోని మాట తన మిత్రులతో అన్నారు. విజయనగరం జిల్లా నుండి 70 మంది మౌనవార్షికోత్సవానికి వచ్చారని ఆయన అన్నారు. ఈ విషయంపై గట్టిగా ఆలోచించాలని ఆయన అన్నారు. నిజమే. ఈ ప్రస్తావనపై తీవ్రంగా ఆలోచిస్తే, ఆయా సెంటర్‌ల అధ్యక్షులు, కార్యదర్శులూ అందరూ మెహెరాబాద్ మౌన వార్షికోత్సవంలో పాల్గొనడానికై వస్తే, స్థానిక సెంటర్‌లకు ఆనాడు విచ్చేసేవారికి తగిన గైడెన్స్ ఎవరిస్తారు. వారి సందేహాలకు జవాబులు ఎవరు చెప్తారు. కాబట్టి మెహెరాబాద్‌కు బాబా దర్శనార్ధం ప్రతి ఏడాది అమరతిధితో పాటు, ఎప్పుడు మనస్సు పడితే అప్పుడు రావచ్చు, పోవచ్చు. కానీ, ప్రత్యేకంగా మౌన వార్షికోత్సవానికంటూ మెహెరాబాద్ వెళ్తున్నాం అని అందరినీ ఊదరగొట్టి, ఒక తంతులాగా, ఇక్కడ రావడం తగదని చింతామణి గారితో పాటు ఇతర పలువురు పెద్దలు కొద్దిసేపు చర్చించారు.

ఇక ఎవరి నిర్ణయం వారిది. ఐతే, తాడేపల్లిగూడెం సెంటర్ అధ్యక్షులు డా. విజయసారధి ఈ వాదనను బలపరిచేలా నాలుగైదేళ్ళ క్రితం నుండి ఆచరణలో ఆయన అమలుచేస్తున్నాడు. డా. సారధి అమరతిధినాడు కూడా మెహెరాబాద్‌కు వెళ్ళడం కంటే, బాబా సెంటర్లలోనే పెద్ద ఎత్తున జరుపుకోవడం వల్ల స్థానిక ప్రజానీకానికి బాబా వారి ప్రేమ సందేశ వ్యాప్తికి మరింత అవకాశం లభించినట్లౌతుందని ఆయన అభిప్రాయం. ఇవి భిన్నాభిప్రాయాలైనా....ఆలోచించవల్సినవేనని పలువురి ఏకాభిప్రాయం. జూలై 10, 11 తేదీలలో మెహెరాబాద్‌లోని A - హాస్టలులో మౌనావతారునిపై చక్కని ఫిల్ము ప్రదర్శన జరిగింది. ఈ ఫిల్ములో మండలి సభ్యుడు ఏరుచ్ బాబా మౌనంలో అక్షరఫలకం వినియోగం, ఆ తర్వాత సంజ్ఞలతో తనకిచ్చిన తర్ఫీదుల గురించి సుమారు 55 నిముషాల నిడివిగల ఈ చిత్రంలో వివరించారు. అలాగే, తెలుగు, హిందీ వ్యాఖ్యానాలతో విడివిడిగా ఫిల్ము ప్రదర్శన జరిగింది.

ఆ మాదిరిగా బాబా ప్రేమికులందరూ మౌన వార్షికోత్సవంలో అవతారుడు, ఆయన ప్రేమికుల నడుమ ఆనందంగా గడిపారు. మెహెరాబాద్‌కు ఎప్పుడు వెళ్ళినా, బాబా సమక్షంలో గడిపే ఆ మధుర క్షణాలు మధురమే. ఆ జ్ఞాపకాలు తీయగానే ఉంటాయి. అక్కడే వుండేవారి విషయం ఏమో కానీ, మనలో చాలామందికి మెహెరాబాద్‌కు ఎప్పుడెప్పుడు వెళ్దామా అనే ఆత్రుతే వుంటుంది. మనకు తల్లీ..తండ్రీ...గురువూ అన్నీ అవతారుడే కదా.

మెహెరాబాద్‌కి వెళ్ళడమంటే నా మటుకు పుట్టింటికి వెళ్తున్నట్లు ఉంటుందని...బాబా ప్రేమికుడొకరన్నారు. అందుకు ఆహ్వానం వుండాలా? అనీ చమత్కరించారు.

ఆయన మాటల్లో ఎంతో ఆనందం, నిజాయితీ వుంది.

ఈ మాటలు మనందరికీ ఆదర్శం కావాలి.

# అప్పుడూ-ఇప్పుడు కూడా



శ్రీ జి యస్ యన్. మూర్తి గొప్ప వక్తగా, వేదాంతిగా, మెహెర్ బాబా ప్రేమికులందరికీ సుపరిచితులే. ఆయన చెప్పిన విషయాలివి. పరిశీలించండి.

శ్రీ జి యస్ యన్ తనకు చాలాకాలంగా వేదాంత పరమైన బ్రహ్మసూత్రాలు, ఉపనిషత్తుల్లో ఎన్నో ప్రశ్నలు ప్రశ్నలుగానే మిగిలి వున్నాయన్నారు. వాటికి తగిన సమాధానాలు, సాధికారంగా సహేతుకంగా జవాబులు చెప్పగలవాని వద్ద నుండి సమాధానాలు పొందాలనే కోరిక వుండేదని, ఆ మేరకు ఒక సందర్భంలో మెహెరాబాద్‌లో బాబాను దర్శించుకున్నప్పుడు తన ప్రశ్నలకు జవాబులు బాబాను అడిగి తెలుసుకోవాలనుకున్నానన్నారు.

తన ప్రశ్నల చిట్టానంతా ఒక కాగితంపై రాసుకొని, అందంగా టైపు చేసుకుని చొక్కా జేబులో వుంచుకున్నానన్నారు. ఆ లిస్టు టైపులోనే నాలుగు పేజీల్లో వుంది. మెహెరాబాద్‌లో బాబా ఎదుట కూర్చుని, తగిన సమయం కోసం ఎదురు చూస్తున్నాను. దాదాపు అదే సమయంలో మండలి సభ్యుడు సో. ఏరుచ్ ఓ చిన్న పుస్తకాల కట్టను తెచ్చి బాబా ఎదుటవున్న చిన్న స్టూలుపై పెట్టాడు.

బాబా ఏరుచ్‌ని పిలిచి, ఆ పుస్తకాల్లోంచి ఓ పుస్తకాన్ని తీసి తనకివ్వమన్నారు. అలా చేతిలోకి తీసుకున్న పుస్తకాన్ని తెరచి, తన చూపుడు వేలుతో చూపిస్తూ, నన్ను తన దగ్గరగా రమ్మన్నారు.

ఆ పుస్తకం నా చేతికిచ్చి, తెరచిన ఆ పుస్తకంలో, బాబా చూపుడు వేలుతో చూపిస్తున్న అక్షరాలను నన్ను చదవమన్నారు.

ఆశ్చర్యం!:

**'The Questions and Its Answers'**

**'ప్రశ్నలు-జవాబులు'** అని ఇంగ్లీషులో రాసి వుంది.

ఆ అక్షరాలు అన్నీ చదవగానే నేను అంతక్రితం అనుకున్న ప్రశ్నలన్నింటికీ జవాబులు దొరికినట్లయింది.

ఆపై బాబా నన్ను వెళ్ళి మండలి సభ్యుడు ఫ్రాన్సిస్ బ్రాబజాన్ ప్రక్కన కూర్చోమన్నారు. అలా కూర్చుని బాబా కేసి తదేకంగా మౌనంగా చూస్తూ వున్నాను.





ఆ పుస్తకం ఇంకా బాబావారి చేతిలోనే వుంది.

నా వేదాంతపర ప్రశ్నలన్నింటికీ జవాబులు లభిస్తున్న ఆ పుస్తకాన్ని బయటకు వెళ్ళగానే కొనుక్కోవాలని మనస్సులోనే అనుకున్నాను.

ఇలా అనుకుంటున్న కొద్ది క్షణాలలోపే, బాబా నాకేసి చూసి, తిరిగి నన్ను తన దగ్గరగా రమ్మన్నారు.

నేను వెళ్ళి బాబా ప్రక్కన నిలుచున్నాను.

ఏమిటి ఆలోచిస్తున్నావ్? అన్నారు.

అబ్బే! ఏం లేదు బాబా అన్నాను.

నాకేసి క్రీగంట చూస్తూ, బాబా తన చేతిలోని ఆ పుస్తకాన్ని నా చేతికి బహుమతిగా ఇచ్చారు. ఈ పుస్తకాన్ని ఎప్పుడూ నీతో వుంచుకో. ఇకపై ఇదే నీకు భగవద్గీత. ప్రతిరోజూ పఠించు. నీ ప్రశ్నలన్నింటికీ జవాబులు దొరుకుతాయి. నన్ను ప్రేమించు. నీకు నా సహాయం లభిస్తుంది, అని బాబా నాతో అన్నారని డా. జి. యన్. యన్ తన జ్ఞాపకాలను పదిలపరిచిన **THE WONDERS OF SILENCE** గ్రంథంలో Page 29-30, ఉటంకించారు.

Keep it always with you. Let this be your Gita;
Read it every day. You will be free from all questions.
Love me. I will help you." అని

మెహెర్‌బాబా అక్కడ నుండి లోనికి వెళ్ళిపోయారు.

ఆ దరిమిలా నా జేబులోవున్న ప్రశ్నల చిట్టాను చింపేశానని డా. జి. యన్. యన్ చెప్పారు.

❋ ❋ ❋

ఇదంతా జి. యస్. యన్‌తో మౌనావతారుని సంభాషణ 1950వ దశకం నాటిది.

ఐతే, నేటికీ అవతారుడు తన ప్రేమికుల ప్రశ్నలు, వారి అనేక శంకల్ని వారి మనస్సులో అనుకున్నదే తడవుగా, లిప్తకాలంలో బాబావారి నుండి జవాబులు లభిస్తున్నాయని పలువురు బాబా ప్రేమికులు తమ అనుభవపూర్వకమని చెప్తారు.

ఎవరి ప్రశ్నలు వారివి. అవి వ్యక్తిగతం కావచ్చు.

ఐనా జవాబుల లభ్యంలోని వేగంలో మాత్రం, **అప్పుడూ-ఇప్పుడూ ఒక్కటే అంటారు బాబా ప్రేమికులు.** మౌనావతారుడు మెహెర్‌బాబా.

అనుక్షణం మన శ్వాసకన్నా చేరువలో ఉంటానన్నాడు - మెహెర్‌బాబా.

---

**❋ కరీంనగర్ జిల్లా లోని తెట్టెకుంట, సిరిసిల్ల, కరీంనగర్ బాబా సెంటర్‌లలో జూలై 10 నాడు బాబా ప్రేమికులు మౌనం పాటించారని శ్రీ దుగ్యాల తెలిపారు.**



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

**ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ**

***(గత సంచిక తరువాయి)***

ఆఘా ఆలీ తండ్రి జడి వానలా వచ్చి వెళ్ళాక, బువా సాహెబ్ - బైలీల మధ్య మాటా మాటా పెరిగింది.

ఇంగ్లీషులో అంటారే టీ కప్పులో తుఫాన్ అని అటువంటిది వారిద్దరి మధ్య ఘర్షణ.

ఈ తుఫాన్‌కీ టీ కప్పు కారణమనుకోండి. అది ఏలాగున అంటే, ఒకరోజున బువా సాహెబ్‌కి చెప్పకుండా బైలీకి టీ ఇచ్చారు. బ్రెడ్ పెట్టాడు.

బైలీకి ఏమిపెట్టినా నన్ను అడగాలి. నేను ఊ అన్నాకనే ఇవ్వాలి కదా. మరి నాకు చెప్పాపెట్టకుండా బైలీకి టీ ఇచ్చిందెవరు? ఇదీ బువా సాహెబ్ ధర్మ సందేహం. బైలీని నిలదీశాడు. నిజం చెప్పు! ఎవరిచ్చారో చెప్పు! అని పట్టుపట్టాడు. ఎందుకు చెప్పాలన్నాడు బైలీ. దీంతో బువా వారి కోపం తారాస్థాయిని చేరింది. బైలీ ఏమన్నా వెనక్కి తగ్గాడా? లేదు. నిప్పు రవ్వలు రాజుకొన్నాయి.

వీరిద్దరి వాగ్వాదం బాబావారి చెవినపడింది.

ఏమిటి నీ రాద్ధాంతం అని బాబావారు బువాసాహెబ్‌ని చివాట్లు పెట్టారు.

టీ ఎవరు ఇచ్చారనే కదా నీ గొడవంతా?

ఇంత చిన్న విషయానికి అంత పెద్ద రభసా?

బైలీ తప్పేమిటి!

ఇచ్చిన టీ త్రాగాడు అంతేకదా!

అందుకని అతనితో తగువు పెట్టుకోవటం సబబేనా?

ఈ మాటే చెప్పారు బాబా.

నువ్వు తప్పుచేశావ్ బువా. క్షమాపణ చెప్పు బైలీతో అన్నారు.

ప్రభువాజ్ఞని శిరసావహించాడు బువా.

తప్పు ఒప్పుకుంటే సరిపోదు కదా, అందుకని బైలీ కాళ్ళపైపడి క్షమించమని అడుగమన్నారు. లెంపలు వేసుకోమన్నారు. చెప్పిన ప్రకారం చేశాడు.

అయినా బైలీ కోపం తగ్గలేదు.

కుత కుత వుడికి పోతున్నాడు.



మెహెర్‌బాబా జులై 2011

ప్రభువు చిన్ననాటి సహచరుడిని నన్ను అవమానిస్తాడా అనుకొన్నాడో ఏమో మరి.

బువా సాహెబ్ ఇక్కడ వుండటానికి వీలేదన్నాడు.

ఆశ్రమానికి పంపేయాలని పట్టుపట్టాడు.

రుస్తుం దగ్గర పనిచేయమనండి బాబా అని అన్నాడు.

బాబా వారు అతనిమాట కాదనలేదు. సరే రుస్తుం దగ్గర పనిచేస్తాడులే అన్నారు.

బైలీ 'హమ్మయ్య' అని వూపిరి తీసుకొన్నాడు.

నా పట్టు నెగ్గింది, బువాకి బుద్ధి వస్తుంది అనుకొన్నాడు బైలీ.

మనస్సులో మాట బాబాకి వినిపించినట్లుంది. వెంటనే సుతిమెత్తగా చివాట్లుపెట్టారు. బువా సాహెబ్ పొరపాటయిందని లెంపలేసుకొన్నాక కూడా మనస్ఫూర్తిగా క్షమించకపోతే నీకు మనస్సు లేనట్లే లెక్క అన్నారు. బాబా మాటలు వాడిగా తగిలాయి.

బైలీకి బుర్ర తిరిగింది.

తప్పయింది బాబా అన్నాడు వెంటనే.

పురుషమండలి వుండే ప్రాంతాన్ని మెహెరాబాద్ అని అంటున్నారు అందరూ.

ఒక్క పాద్రి తప్ప.

మాది మెహెరాబాద్ కాదు, హరిజనవాడ అనేవాడు అతను.

సరదాగా నవ్వుతూనే అనుకోండి.

బాబావారు పెట్టిన మెహెరాబాద్. పేరు ఎందుకు నచ్చలేదయ్యా అంటే, పాద్రి ఏమనేవాడో తెలుసా! మాది మెహెరాబాదే కాదనను. నేనే కాదు ఎవరూ కాదనరు. కానీ ఇక్కడ మాకు రంగు, రుచి లేని భోజనం పెడుతున్నారు. పేదవాళ్ళు తినే నాసిరకం వంటలు చేస్తున్నారు. భోజనం విషయంలో నిరు పేద దళితులకీ మాకూ తేడా లేదు. అందుకనే ఇది హరిజనవాడ అని చమత్కరిస్తున్నాననేవాడు.

పాద్రి మాటలు బాబావారి చెవిని పడ్డాయా!

ఏమో మరి! తెలీదు.

అయినా సర్వాంతర్యామికి తెలియనివి వుంటాయా?

అందుకేనేమో ఆగష్టు 13న బాబావారు ఒక ప్రకటన చేశారు.

నేటి నుంచీ మెహెదాబాద్ మహర్ వాడ.

ఇక్కడి పురుష మండలిని ఈవాల్టి నుంచీ వాళ్ళ పేర్లతో పిలిచేది లేదు.

వాళ్ళని మెహెర్ -1, మెహెర్ -2, అంటూ పిలుద్దాము అన్నారు.

బాబావారి నిర్ణయం, పాద్రీ పరిహాసానికి సరైన బదులు అనవచ్చు.

మహర్లు మహరాష్ట్రలో తక్కువ కులస్థులు.

వాళ్ళు దళితులు. వూరికి దూరంగా వెలివేసినట్లు వుంటాయి వారి నివాస ప్రాంతాలు. మహర్ వాడ అంటే మహర్ వీధి అనో, మహర్‌ల కాలనీ అనో చెప్పవచ్చు. మెహెరాబాద్‌లో పెడుతున్న భోజనాదికాలు నిరుపేదల తిండి అని కదా పాద్రీ వ్యాఖ్యానం. అందుకనే కదా మాది హరిజనవాడ అని అతను చమత్కరించింది. నీ దృష్టిలో మెహెరాబాద్ హరిజనవాడలా కనిపిస్తే అలానే కానీ. నేను కాదంటానా అని బాబావారు అన్నారా అనుకోవాలి. మరో రకంగా చూస్తే, మీరంతా ఆధ్యాత్మిక మార్గంలో అట్టడుగు మెట్టుపైనే వున్నారు. సదా గుర్తుంచుకోండి అని కూడా బాబావారు చెప్పకనే చెప్పారేమో. అవతారుని సన్నిధిలో వుంటున్నా అవతారుని ఆజ్ఞమేరకు నడుస్తున్నా సరిపోదు. మనసా వాచా అవతారునికి అంకితం కావాలి. సంకోచాలు, బిడియాలు వుండకూడదు. అవతారుడి ప్రతి ఆదేశం మహా ప్రసాదం అనుకోవాలి అని బాబావారు పరోక్షంగా హెచ్చరించారా! ఏమో! ఎవరికి తెలుసు.

మౌనమూర్తి భాషకి భాష్యం చెప్పగలవారమా మనం.

ఆగష్టు 14వ తేదీ పార్శీల ఉగాది.

మండలిలోని పార్శీలు తమ కొత్త సంవత్సరాన్ని వేడుకగా జరుపుకొన్నారు. ఆ వేళ స్కూలుకి శలవు ప్రకటించారు. ఉదయాన్నే పిల్లలు ఆటల పోటీలు పెట్టారు. పదిన్నరకల్లా పిల్లలు బాబావారి సన్నిధి చేరారు. భక్తి శ్రద్ధలతో ప్రభువు పాద పూజ చేశారు. నీళ్ళతో శుభ్రంగా కడిగారు. ఆ నీళ్ళని తలపై జల్లుకుని తరించారు.

పెండూ, పాద్రీ, పెసూ ఎప్పుడూ బాబావారి చుట్టూరా తిరుగుతుంటారు. ప్రభువు ఎప్పుడు పిలిచినా పలికేవారు. ఏ అవసరం కనిపించినా వెంటనే కలుగజేసుకొనేవారు. ఇది వాళ్ళ కర్తవ్యం, బాధ్యత అనేకంటే బాబావారి పట్ల వారి ప్రేమకీ, భక్తి విశ్వాసాలకీ ప్రతీక అంటే సరి.

కానీ ఎందువల్లనో బాబా పాద పూజ సమయంలో ఆ ముగ్గురూ కనిపించ లేదు. ఎక్కడికి వెళ్ళారో, ఎందుకు వెళ్ళారో తెలియదు.

వీళ్ళ గైర్‌హాజరు బాబాకి నచ్చ లేదు.

ఆనాటి ఏర్పాట్లు కూడా బాబావారికి నచ్చ లేదు.

ఆ మాట విష్ణు, షాహనీలతో అన్నారు.

పోనీ కదా అని వూ అన్నాను.





ఈ వేడుకలకి అయినా సరే మీరు సరైన ఏర్పాట్లు చేయలేదు. నన్నెందుకు ఇలా విసిగిస్తున్నారు అన్నారు చిరాకుగా.

ఉగాది సాయంత్రం వేడుకల్లో భాగంగా రెండు ఉపన్యాసాలని ఏర్పాటు చేశారు. మొదటి వక్త ధాకే. రెండవ వక్త దస్తూర్. హాస్యపు జల్లులు కురిపించాడు ధాకే. అయితే దస్తూర్ ప్రసంగం సీరియస్‌గా సాగింది. ఒక విధంగా చెప్పాలంటే, ఇద్దరికి ఇద్దరూ శ్రోతల సహనాన్ని పరీక్షించారు. ధాకేలో హాస్యం పాలు ఎక్కువయితే, దస్తూర్ తన ధోరణిలో తానూ వెళ్ళాడు. ఇదేమాట బాబా అన్నారు. ఇద్దరూ నాలుక కరుచుకొన్నారు. తప్పయిపోయిందని మనస్సులోనే లెంపలు వేసుకొన్నారు.

టోకాలోనే వుంటున్న రమ్జూ సోదరి అమీనా జాఫనకి కలరా సోకింది. ఆగష్టు 15న ఆమె పరిస్థితి కొంచెం విషమించింది. బాబావారు అర్ధరాత్రి కూడా వచ్చి చూశారు. దగ్గర వుండి మందులు ఇచ్చారు. బాబావారి సంరక్షణలో ఆమె త్వరలోనే కోలుకొంది.

ఆగష్టు 11న ఆఘా ఆలీ తండ్రి టోకా వచ్చి, హడావుడి చేసిన సంగతి పాఠకులకి గుర్తుంది కదా! బాబా వారిపై పోలీసులకి ఫిర్యాదు చేస్తానంటూ అతను అహమ్మద్‌నగర్ వెళ్ళాడు. అక్కడ అతనికి చుక్క ఎదురైంది. నా కొడుకుని వాపసు పంపమంటే పంపడం లేదు అని పోలీసులకి చెప్పాడు. అబ్బే! ఇది మా పని కాదు. కోర్టుకి వెళ్ళండి అని పోలీసులు సలహా ఇచ్చారు. ఈ వార్త టోకా చేరింది. బాబా వారికి చెప్పారు. ఓ! అలా చేశాడా! అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఏమిటీ! హాజీ మహమ్మద్ కోర్టుకి వెళతాడా! వెళ్ళితే వెళ్ళనీయండి! అదీ మన మంచికే. కోర్టు వారే ఏదో ఒక తీర్పు చెప్తారు. ఈ గొడవ ఇంతటితో ఆగుతుంది. నెలకో, రెండు నెలలకో రావడం, నా కొడుకు నాతో పంపమని రభస చేయటం వుండదు అన్నారు.

ప్రధానోపాధ్యాయుడు ధాకే గారు స్కూలుకి ఆలస్యంగా రావటం రివాజు అయింది. అన్ని రోజులూ మన రోజులు కావు కదా.

అలవాటు గ్రహపాటు అవుతుంది ఒకోసారి.

అదే జరిగింది.

ఒక రోజున ఆయన స్కూలుకి ఆలస్యంగా వచ్చాడు.

ఇది బాబావారి కంట పడింది చివాట్లు పెట్టారు.

శిక్ష విధించారు. ఇంతకీ అదేమి శిక్ష అని అనుకొంటున్నారా. అయితే వినండి పాఠకమహాశయా! ఆ వేళ పార్శీల ఉగాదినాడులాగా హాస్యంగా మాట్లాడు. అదీ ఎక్కువ సేపు కాదు. ఒక అర గంట సేపు చాలు అని బాబా అన్నారు. ఈ ఆదేశంలో అంతర్లీనంగా ఒక సందేశం దాగి వుంది. అది ఏ పనిచేసినా ఆ పని వల్ల ఎవరికీ ఇబ్బంది కలగ కూడదు. ఏ పని అయినా నిర్ణీత వ్యవధిలోనే చేయాలి. గడువు మీర కూడదు.

**60**వ దశకంలో జి.ఎస్.ఎన్.మూర్తి గారికి ఈ పాఠం బాగా వంట పట్టింది. అదీ బాబావారి వల్లనే. అది ఎలాగన జరిగింది అంటే..... మూర్తి గారు అనర్గళంగా మాట్లాడ గలరు. నువ్వు నా వివేకానందుడివి అనేవారు బాబా. పూనా మారు మూలల నుంచీ ప్రేమికులు వచ్చారు. అంత మందిని చూసి మూర్తి గారి మనస్సు ఆనందంతో గెంతు లేసింది. ఉపన్యాసం వరదలై ప్రవహించింది.

పూనా సెంటరు పెద్ద రామకృష్ణన్ గారు గడియారం కేసి చూడవయ్యా మహానుభావా అని ఎన్నిసార్లు సంకేతాలు చేసినా మన మూర్తి గారు పట్టించు కోలేదు సరికదా తన వేదాంత ధోరణితో సోదాహరణ ప్రసంగం చేసి హమ్మయ్యా! ఈ వేళ ఎంతో ఆనందంగా వుంది అంటూ జైబాబా చెప్పి కూర్చొన్నారు.

మర్నాడు బాబా సన్నిధిలో ఈ ఉపన్యాసం సంగతి ప్రస్తావనకు వచ్చింది.

బాగా మాట్లాడావా మూర్తీ అంటే, భలే బాగా మాట్లాడాను బాబా అన్నాడు.

మరి రామకృష్ణన్ గారు వూరుకోలేక పోయారు.

బాబా! ఉపన్యాసం బాగుంది కానీ మేము ఇళ్ళకి వెళ్ళే సరికి బాగా ప్రొద్దు పోయింది. ఉదయాన్నే మళ్ళీ ఆఫీసులకి వెళ్ళాలి కదా, ఎన్ని రకాలుగా చెప్పాలని ప్రయత్నించినా మూర్తి పట్టించు కోలేదు. తన ధోరణిలో మాట్లాడుతూపోయాడని ఫిర్యాదు చేశాడు.

మూర్తి గారు బుద్ధిమంతుడైన బాలుడిలా చేతులు కట్టుకొని నిలబడ్డాడు.

మీ దండనకు నేను రెడీ అన్నట్లుంది ఆయన తీరు.

అప్పుడన్నారు బాబా! మీరు ఏ పనిచేసినా కాల నియమాన్ని పాటించాలి.

అలా చేయని పక్షంలో మీ పని వృథా క్రింద లెక్క అని.

బాబావారి ఉవాచని అందరూ గుర్తుంచుకోవాలి. -అనువాదకుడు.

డైనింగ్ హాలులో ఒక ప్రక్కగా టేబుల్ టెన్నీస్ బల్ల వుంది. అడపా దడపా బాబావారు టేబుల్ టెన్నీస్ ఆడేవారు. 1880 దశకంలో బ్రిటన్‌లో మొదలయింది ఈ ఆట. అప్పట్లో దీన్ని విఫ్-వాఫ్ అనేవారు. దరిమిలా ఈ ఆటకే పింగ్-పాంగ్ అనే పేరు వచ్చింది.

ఇందులో చైనా, మలేసియా, ఇండోనేషియా బాగా అందెవేసిన దేశాలు. 1988లో టేబుల్ టెన్నీస్‌కి ఒలింపిక్ ఆటల దర్జా లభించింది. అప్రస్తుత మనిపించినా, ఈ సంగతులు చెప్తున్నది ఎందుకంటే పింగ్-పాంగ్ వెనుక బాబావారి అదృశ్య హస్తమున్నదని పేర్కొనడానికే.

బాబావారి ప్రేమాశ్రమం, టోకా ఆశ్రమం నడుస్తున్న సమయంలో అంటే 1926 ప్రాంతంలోనే అంతర్జాతీయ టేబుల్ టెన్నీస్ ఫెడరేషన్ ఏర్పడింది. అప్పటినుంచే అంతర్జాతీయ టేబుల్ టెన్నీస్ పోటీలు జరుగుతున్నాయి.





ఇక మళ్ళీ బాబా కథామృతంలోకి వస్తే, ఢాకేకి 'శిక్ష' వేసిన రోజు సాయంత్రం బాబావారు ఒక గంట టేబుల్ టెన్నీస్ ఆడారు. సోదరులు జాల్, బెహరంలతో కాసేపు, సోరాబ్ హన్సోటియా కొడుకు దారాతో మరి కాసేపు బాబా ఆడారు. దారా అప్పట్లో బాబా స్కూల్లో చదువు కొంటున్నాడు. బ్రిటన్ నుంచి వచ్చిన మెరిడిత్‌స్టార్ దొర గారు టోకాలో ఏం చేస్తున్నారు? ఇక్కడి ఆధ్యాత్మిక వాతావరణం నచ్చిందా? ఇక్కడే బాబావారి దగ్గరే వుండిపోవాలనుకొంటున్నారా? వెనక్కి వాపసు వెళ్ళిపోవాలనుకొంటున్నారా? ఈ వివరాలు తెలుసుకోవాలని వుందా? అయితే వినండి.

మెరిడిత్ స్టార్ టోకాకి వచ్చి చాలా రోజులు అయింది. ఎవరితోనూ కలవడం లేదు. ఎక్కువగా వంటరిగానే వుంటున్నాడు. పగలు ధ్యాన ముద్రలో గడుపుతున్నాడు, రాత్రిళ్ళు కూడా ధ్యానం చేస్తున్నాడు. ధ్యానదీక్ష ఫలించాలనీ, భగవద్దర్శనం దిశగా త్వరత్వరగా అడుగులు వేయాలనీ దొర గారి కోరిక. ఈ మధ్యన ధ్యానం చేస్తుంటే ఏవో కొన్ని అనుభూతులు కలుగుతున్నాయి. ఇవి అనుభూతులు అనటం కంటే, అనుభూతులు లీలగా లభిస్తున్నాయంటే సబబు. ఈ కాస్తకే దొర గారి ఆనందం గెంతులు వేస్తుంది. రోజూ బాబా దర్శనానికి రాగానే, ముందురోజు అనుభవాన్ని ఎంతో అబ్బురంగా చెప్పేవాడు. తన అనుభూతులు అసాధారణమైనవన్నట్లు కథలు కథలుగా చెప్పేవాడు. రోజులు గడుస్తున్నకొద్దీ, తన తపస్సు ఫలించిందన్న భావన అతనిలో పెరిగింది. ఇక భగవత్ సాక్షాత్కారానికి నేను రెడీ అన్న నమ్మకం కలిగింది. ఆగష్టు 16న బాబావారితో ఈ మాటే అన్నాడు. తన తాజా అనుభూతిని వర్ణించాడు. అనంతమూర్తి అలా లీలగా కన్పించినట్లయిందన్నాడు. ధ్యానంలో కూర్చోగానే ఈ భావన కలిగింది. వెంటనే మనస్సు దూదిపింజలా తేలిపోయింది, అనిర్వచనీయమైన ఆనందావస్థ అది, అని మెరిడిత్ స్టార్ మహాశయుడు చెప్తుంటే బాబావారు 'ఓహో! అలాగా! సంతోషం' అన్నారు. ఓ హితవు పలికారు. అణుకువగా వుండమన్నారు. ఆ సమయంలో అక్కడే సోరాబ్ హన్సోటియా కొడుకు దారా వున్నాడు. ఆ కుర్రాడికి ఓ హితవాక్యం చెప్పారు. బ్రహ్మైక్యం గురించో, దైవ సాక్షాత్కారం గురించో ఆలోచించకురా అన్నారు. నీ దృష్టి అంతా ప్రేమపై పెట్టు అని చెప్పారు. నాపై మనస్సుపెట్టి ధ్యానం చేయి. ఇంక వేటి గురించీ పట్టించుకోకు. అలా చేస్తేనే నన్ను ప్రేమించగలుగుతావు అని దారాకి భక్తి, ప్రేమ యోగాలని రెండు ముక్కల్లో చెప్పారు. పర్షియన్ భాషలో ఒక సామెత వుంది. జంషెడ్, ఖైఖుస్రూ వంటి వేలాది మంది రాజులు, రారాజులు కుతుబ్ ముందు బానిసలే అన్నది ఆ నానుడి సారాంశం అని బాబావారు దారాకి భగవన్మార్గాన్ని బోధిస్తుంటే మెరిడిత్ మహాశయుడు చెవులు రిక్కించి విన్నాడు. ఆ దొర వారిపై ఈ మాటలు ఏమైనా ప్రభావం చూపించాయా? ఇది తెలుసుకోవాలంటే కొన్నిరోజులు ఓపిక పట్టాలి. తప్పదు మరి.

-సశేషం.

# కబురు తెచ్చే కలవరం

(మల్లాది రామారావ్)

రెండేళ్ళ క్రిందట సంక్రాంతి పండుగ వెళ్ళిన మర్నాడు అనిపించింది. ఇకమీదట ఎక్కడి నుంచి ఫోను వచ్చినా, రెండే రెండు కబుర్లు చెవిని పడతాయని. ఒకటి ఫలానావారు బాబాలో ఐక్యమయారని, రెండవది ఫలానావారి పిల్లాడికో పిల్లకో వివాహం నిశ్చయమయిందని.. ఇలా రెండు రకాల కబుర్లనే తరుచు వినాల్సివస్తుందని ఎందుకు అనిపించింది అంటే, దానికి కారణం ఇటీవల మా మెహెదాబాద్ యాత్రలో కొండపై ఎక్కడ చూసినా అన్నీ కొత్త ముఖాలే. పరిచయం వున్న వ్యక్తులు తక్కువ. ఆ పరిచయస్థుల్లో కూడా కళ్ళు పూర్తిగా కనిపించనివారు, సరిగా వినపడనివారు ఎక్కువగా వున్నారు. ఇదంతా కాలమహిమ అనవచ్చు. లేదా, తరాలు మారుతున్నాయనీ అనాలి. కొత్తవారు ఇటీవల చాలామంది అధిక సంఖ్యలో మెహెరాబాద్‌కి వస్తున్నారు. ఏది ఏమయినా, తెలిసిన ముఖాలు, సరదా సరదాగా కబుర్లు చెప్పుకొన్న వ్యక్తులు, ఎంతో ప్రేమతో ఆదరణతో పలుకరించిన ఆనాటి సహృదయాలు క్రమేణా కనుమరుగవుతున్న మాట నిజం. ఇది అందరూ ఒప్పుకుంటారు.

రోజులు దొర్లి పోతున్నాయి... వడివడిగా... అన్నట్లు ... ఈ మాటలకు కాపీరైటు నాది కాదు. త్రినాధ్ రథో గారిది. ప్రస్తుతానికి కాపీరైటు నువ్వేవుంచుకో, నాకు పిలుపు వచ్చింది, వెళ్ళి పోతున్నానని బాబాలో కలిసిపోయారు. ఆయనది ఏ వూరో, ఏ కులమో, ఏమి భాషో నాకు తెలియదు. మా ఇద్దరిదీ బాబా కులం, బాబా మతం, బాబా భాష, ఇంతకంటే ఇంకేమి కావాలి. మా పరిచయం 1920 నాటి అమరతిథి విడిదిలో జరిగింది. ఉదయాన్నే స్నానాదికాలు ముగించుకొని, సమాధి దర్శనానికి రెడీ అవుతుంటే, ఏమోయి కంఠ లంగోటి ఆంటూ దూరంగా తెలిసిన గొంతు వినిపించింది. ప్రక్కకి తిరిగి చూస్తే ఎదురుగా రథో గారు. మెడకి లంగోటిలా కట్టుకుంటారు కాబట్టి టై ని అలా అన్నానోయ్ అన్నారు చనువుగా. నేను నా కంఠానికి వ్రేలాడుతున్న తాడును సరిచూసుకొంటుంటే. అప్పటి నుంచీ అడపా తడపా కలుసుకొన్నాము. ఒకే వేదికపై కూర్చొని బాబావారి గురించి మాట్లాడాము. మాకు తెలియకుండానే ఇద్దరి ప్రసంగాంశాలని బాబావారే నిర్దేశించారు. నేను పిపీలకాది బ్రహ్మ పర్యంతం అంటూ, చరిత్ర, సృష్టి పుటలని తిరుగ వేస్తే, అవతారావిష్కరణ చేసేవారు రథో గారు. వృత్తిపరంగా నలుగురితో ఎలా మెలగాలో అందర్నీ ఎలా కూడగట్టుకు రావాలో ఆయనకి వెన్నతోపెట్టిన విద్య. ఇందువల్లనే అనండి, అహంకారాన్ని ఆమడ దూరంలో పెట్టి కలిసికట్టుగా పనిచేయ గల అలనాటి ఆయన తోటి ప్రేమికుల వలన అనండి, విశాఖ నౌకా నిర్మాణ కేంద్రంలో బాబా మందిరం వెలసింది. అలా ఆ ప్రకారంగా అరవై దశకంలోనే స్వంత భవనాన్ని





ఏర్పాటు చేసుకొన్న కేంద్రాల జాబితాలో విశాఖ చేరింది. ఆధునిక మాధ్యమాలైన రేడియో, వార్తా పత్రికల ద్వారా బాబా బాబా నామవ్యాప్తికి కృషిచేసి సఫలీకృతులైన అతి తక్కువ మందిలో రథో గారు ఒక్కరు. వృత్తి పరంగా పత్రికా రంగంలో వున్నా, నేను ఆయనంతగా చొరవ చూపలేక పోయాను. ప్రయత్నం కూడా చేయలేదు. ఎందువల్లన అంటే నా దగ్గర సమాధానం లేదు. ఆంధ్రప్రభ వార పత్రికలో వెనుక కవరు పేజీపైనో, లోపలి పేజీలోనో బాబావారి ఫొటో పడేది అరవై, డబ్భయవ దశకాల్లో, కేవలం ఏడాదికి ఒక్కసారే. ప్రభలో పనిచేస్తున్న ఒక బాబా ప్రేమికుని చొరవ వల్ల యుగవతారుని ఫోటో పాఠకులకి లభించేది. ఆ చొరవ మానవయత్నం అనటానికి లేదు. ప్రేమమూర్తి కృప అనాలి. ఆయనే అన్నారుగా వొకసారి, మీరెవరూ నాపని చేయనక్కర్లేదు, నా పనిని నేను చేయించుకుంటాను అని. ఇంతకీ చెప్పవచ్చేది ఏమంటే, నాకు ఆ చొరవని బాబావారు మొన్నమొన్నటి వరకూ ప్రసాదించ లేదు. ఎందుకనో ఏమో! నేను ఎన్ని వేల మైళ్ళయినా ఎవరితోనూ మాట్లాడకుండా ఒక ప్రక్కకు ఒదిగి కూర్చొని రైలు ప్రయాణం చేయగలను. రథో గారు అలా కాదు. నలుగుర్నీ పలకరిస్తారు, నవ్విస్తారు. కమ్మటి కబుర్లు చెప్తారు. ఈ ప్రవృత్తి వల్ల ఆయనకి ఎందరో బాబా ప్రేమికులు పరిచయమయ్యారు. ఒక సంఘటన ఆయన మాటల్లోనే... ఢిల్లీలో ట్రెయినింగ్‌కి వెళ్ళి హాస్టలులో వుంటున్నాను. నాది మూడో అంతస్తు గది. రోజూ మెట్లెక్కి గదిని చేరేవాడిని. అలానే మెట్లుదిగి ట్రయినింగ్‌కి నలుగురితోపాటు వెళ్ళేవాడిని. ఒకరోజున రెండో అంతస్థు దగ్గర కాసేపు ఆగాను. ఎదురుగా గది తలుపు కాస్తంత తెరిచి వుంది. అటుకేసి చూసేను. బాబా కనిపించారు. ఆ గదిలోని ఆగంతకుడూ బాబా ప్రేమికుడే... రథో గారితో కలిసి రోజూ క్లాసులకి వెళ్తున్నాడా మధ్యవయస్కుడు. బాబా బ్యాడ్జిని పెట్టుకోవటం అలవాటుకాని ఆ రోజుల్లో ఎవరు బాబా ప్రేమికులో ఎవరికి తెలుస్తుంది. అదే జరిగింది వీరి విషయంలో కూడా. వీరిద్దరూ తిరిగి కలుసుకున్నారో లేదో తెలియదు కానీ నేను రథో గారిని డబ్భైవ దశకం తర్వాత కలుసుకోలేదు. ఉద్యోగరీత్యా ప్రవాసాంధ్రుడని కావటంతో నా రాకపోకలు అమ్మా నాన్నల కోసం హైదరాబాదు, గుంటూరులకే పరిమితమయినాయి. రథో గారు మాత్రం మరచిపోకుండా గుర్తుచేస్తున్నానోయ్ అంటున్నట్లు ఉత్తరం వ్రాసేవారు. ఈయనలాగానే మరో దొడ్డ మనస్కుడు శ్యామలరావు గారు. ఆయన ఇంజనీరు. జనవరి ఒకటవతేదీకి శుభాకాంక్షలు చెప్పుకోవాలన్న మా అగ్రిమెంట్‌ని ఆయన పాటించి నాపై కోపంతో బాబా దగ్గరకి వెళ్ళిపోయాడు. నాల్గయిదేళ్ళ క్రిందట రథో గారు ఢిల్లీ వచ్చారు వాళ్ళ అమ్మాయి, అల్లుడు ఢిల్లీలో వుండటం వల్ల. ఇద్దరం ఫోనులో మాట్లాడుకొన్నాం, కలవాలనుకొన్నాం, చాలా ప్లానులే వేసేము కానీ కుదర్లేదు. సుగర్‌తో కళ్ళు కనబడకుండా పోవటంవల్ల కదలలేని పరిస్థితి నాది. ఇక రేపు రథో గారి తిరుగు ప్రయాణమనగా కలిసే వీలు చిక్కింది కానీ ఫోన్‌కే పరిమితమయింది మా సంభాషణ. జీవితం

గమ్మత్తయిందని అనుకోవటం ఇందుకేనేమో, ఏదో చేయాలని, ఏదేదో సాధించాలని అనుకోవటమే తప్పు, అనుకొన్న ప్రకారం చేయలేము.

**మూర్తి గారి వేదాంతం:-**

జి.ఎస్.ఎన్. మూర్తి గారితో పరిచయం లేని బాబా ప్రేమికులు, ముఖ్యంగా ఈ తరం వారిలో చాలా తక్కువ. ఢిల్లీ సెంటర్ వార్షికోత్సవం వేడుకలకి ఏటా ఆయనే ముఖ్య అతిథి. అది అలవాటా కాదు? బాబావారి ఆదేశం. మౌనమూర్తికి భాష్యం చెప్పే వేదాంతిగా మూర్తి గారు బాబా మాటల్ని తు.చ. తప్పక పాటించారు. ఆరోగ్యం బాగా వున్నంత వరకూ ఢిల్లీ సెంటర్ వేడుకలు ఆయన ఆధ్వర్యంలోనే జరిగాయి. ఈవేళ్టికి నా ఉపన్యాసానికి కామా పెడుతున్నాను. ఫుల్‌స్టాప్ పెట్టడం లేదంటూ చమత్కరించేవారు. మూర్తి గారు సౌమ్యుడు, ఎవర్నీ నొప్పించే స్వభావం లేదు. అయితే ఒక్కోసారి కటువుగా వుండేది ఆయన మాట. ఎందుకు అని అడిగితే, ఒక ఉదాహరణ చెప్తాను. ఉత్తర ప్రదేశ్ నుంచి వచ్చిన ప్రేమిక ఉపన్యాస చక్రవర్తి, తమ పాండిత్యాన్నీ, ఇతిహాసాలు, పురాణాలపై తమకున్న పట్టుని చెప్పకనే చెబుతున్నాడు. బాబా కార్యక్రమాలన్నీ, సందేశాలన్నీ అలనాటి అర్థాల నుంచి చూపిస్తున్నాడు. కృష్ణుడు, గోపికల ప్రస్తావన తెచ్చి తనదైన వ్యాఖ్యానాన్ని అలవోకగా చేప్తుంటే, ప్రేమికుల్లో నావంటి వారికే ఇబ్బంది అనిపించింది. 'నువ్వే నా వివేకానందుడివి' అని బాబావారిచే ముద్ర వేయించుకొన్న మూర్తి గారి సంగతి వేరే చెప్పాలా! రెండు చురకలు వేశారు. గుంటూరు మిరపకాయంత ఘాటుకి ఆ పెద్దమనిషి తల్లడిల్లాడు.

కాకలు తీరిన యోధుల వంటి బాబా ప్రేమికులు ఎందరో తమ జ్ఞాపకాలన్నీ, అనుభవాలన్నీ పుస్తక రూపంలో తెచ్చారు. మూర్తి గారూ తమ పుస్తకం ప్రచురించారు. వారికీ వీరికీ తేడా అల్లా వారిది 'మూల్య' రచన. వీరిది 'అమూల్య' రచన. అంటే పుస్తకానికి వెల పెట్ట లేదు. కాపీరైటు కూడా ఉంచుకోలేదు. మహానుభావుడు ఎందుకిలా చేశారండీ అని అడిగితే, బాబా కోసం చేసిన రచనకి కాపీరైటు కూడానా అని ఎదురు ప్రశ్నవేశారోసారి.

వేదాంత భేరి మ్రోగిస్తూ బాబా రంగంలోకి అడుగు పెట్టడంవల్ల మూర్తి గారు ప్రసంగాల్లో ఆ పాత మెరుపు కనిపించేది. అయితే, ఇది ఏదో నా వ్యాఖ్య అని అనకుండా, వేదాంత పరిభాష, బాబావారి మౌన భాష ఒకటే అని చెప్పే ప్రయత్నం కనిపించేది. ఇందువల్ల నా వంటివారికి, అంటే వేదాంత రహస్యాలు తెలియని పామరులు ఇబ్బంది ఫీలయ్యే వాళ్ళం. ఒకసారి మాటల సందర్భంలో 'విమ్' అంటే ఏమిటి, తెలుగులో ఎలా చెప్పవచ్చు అని ప్రశ్నించాను. మూర్తి గారి జవాబుతో కొన్ని పదుల పేజీలు నిండుతాయి. కట్టె, కొట్టె, తెచ్చె అంటూ మూడు ముక్కల్లో రామాయణాన్ని చెప్పిన వారున్నా! గైడ్లు చదివి పరీక్షలు పాసయిన జాతి మాది. ఇంపార్టెంటు ప్రశ్నలు చదివితే సదిపోతుందనే





తరం మాది. అందువల్ల మూర్తి గారి వ్యాఖ్య నిరాశ కల్గించింది అంటే అతిశయోక్తి లేదు. ఒకటి రెండు మాటల్లో నిగూఢార్థాన్ని తేట తేట పదాల్లో చెప్పగల దిట్ట మూర్తి గారు. బహుశా ఎందుకనో ఆ వేళ ఆయనాపని చేయలేదు.

విమ్, గాడ్ రియలైజేషన్ వంటి మాటలకి ఎప్పుడూ ఒకే అర్థం, ఒకేరకమైన వ్యాఖ్య కూడదన్న సంగతి ఆనాటి మూర్తి గారి మాటల్లో వ్యక్తమయింది. గాడ్ రియలైజేషన్ అంటే బ్రహ్మైక్యం - పరమాత్మునిలో ఐక్యం అని కొందరు పెద్దలు అర్థం చెప్తారు. ఒకసారి పరమాత్మలో లీనమయ్యాక పునర్జన్మ వుండదు కదా, అందుకని కూడా బ్రహ్మైక్యం అన్న పదాన్ని ఉపయోగిస్తున్నారు కొందరు. మూలం, ఇంగ్లీషులో ఏ సందర్భంలో ఈ పద ప్రయోగం జరిగిందో గమనించి సరి అయిన తెలుగు పదాన్ని ఎంచుకోవాలన్నది కొందరి అభిప్రాయం. నేనీ అభిప్రాయంతో ఏకీభవిస్తాను. ఎందుకంటే భగవత్‌సాక్షాత్కారం అన్న భావంలో కూడా గాడ్ రియలైజేషన్ అన్న పద ప్రయోగం జరిగిన సందర్భాలు చాలా వున్నాయి. మనకి లార్డ్ మెహెర్‌లోనే ఈ దృష్టాంతాలు కనిపిస్తాయి. మరి బ్రహ్మైక్యం - భగవత్ సాక్షాత్కారం రెండూ ఒకటేనా అంటే కాదు. రెండు వేర్వేరు. మన తెలుగు పౌరాణిక సినిమాల్లో చూడండి చిటిక వేస్తే విశ్వరూపం చూపిస్తారు. మరి విశ్వరూప దర్శనం అంటే భగవత్ సాక్షాత్కారమే కదా. ఈ అదృష్టం అందరికీ దక్కదనుకోండి అది వేరే సంగతి.

**డాన్ స్మారక సభ:-**

ఇంతకీ ఈ విషయాన్ని ఎందుకు ప్రస్తావించానంటే, డాన్ స్టీవెన్స్ గారికి ప్రేమాంజలి సమర్పించడానికని భగవద్వచనానికి సంపాదకుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన ఈ అమెరికన్ దేశస్థుడు, బాబావారిని ఆరాధించినంత భక్తిశ్రద్ధలతో పూజ చేసేవారు చాలా తక్కువమంది. సూఫీ వేదాంతం వొంట బట్టించుకోవటం వల్ల బాబావారి వెంట కదలగలిగాడు. బాబావారి ప్రచారానికే జీవితాన్ని అంకితం చేశాడు. పాఠకులు విమర్శగా తీసుకోకపోతే, ఒక మాట అనాలనిపిస్తోంది. భగవద్వచనం నారికేళపాకం కావడానికి డాన్ మహాశయుడు కొంత వరకు కారణమని నా నమ్మకం. రచన పాఠకులకి చేరువకావడానికి ప్రయత్నించాల్సిన బాధ్యత సంపాదకునిది. భాష ఎలా వుంది, కామాలు, ఫుల్ స్టాప్‌లు సక్రమంగా వున్నాయా, స్పెల్లింగ్‌ల్లో తప్పు దొర్లటం లేదు కదా అన్న తాపత్రయం అవసరమే. అంతకంటే అవసరం, పుస్తకాన్ని పాఠకుడి చేత చదివించ గల నేర్పు బాబావారు దయ దలిస్తే ఈ లోటు కొత్త సంపాదకుల వల్ల తీరుతుందని ఆశించుదాం. ముమ్ముందు రోజుల్లో భగవద్వచనం టీకా తాత్పర్యాలతో వెలువడుతుంది. నిస్సందేహంగా. ఇంతవరకు భగవద్వచనాన్ని యధాతథంగా పునర్ముద్రించడం జరిగింది.

డాన్ మహాశయుడు చేసిన ఎనలేని సేవ-భగవద్వచనంపై చర్చా గోష్ఠిల నిర్వహణ. ముఖ్యంగా బ్రిటన్‌లో జరిపిన గోష్ఠి కార్యక్రమాల విశేషాలని ఆయన పుస్తకరూపంలో

తెచ్చాడు. బుర్రకి పదును పెడుతుందీ పుస్తకం. మనకి నిత్యం ఎదురయ్యే అనేక ప్రశ్నలకి సమాధానాలని ఇస్తుంది. ఆయన ఢిల్లీ వచ్చినప్పుడు ఒక ప్రశ్న వేశాను, నాది కొంటె ప్రశ్న అన్నారు కొందరు. డాన్ మాత్రం సీరియస్‌గానే తీసుకొన్నాడు. ఐతే ఆ మహనీయుడి జవాబు నాకు సంతృప్తినివ్వలేదు. మా భారతదేశంలో ఎందరో దేవుళ్ళున్నారు మాకు ప్రతిపనికీ వో దేముడున్నాడన్నా తప్పు లేదు. తక్కువ కులాలు, జాతులు వారి కోసం కూడా వేరే దేముళ్ళు, దేవతలున్నారు. ఇంతమంది దేముళ్ళ మధ్య పుట్టి పెరగడంతో, మాలో చాలా మందిమి బాబావారి దగ్గరకి వచ్చినా, ఆయనే సర్వాంతర్యామి, యుగావతారుడు అని అంగీకరించినా, ఎందుకనో పాత అలవాట్లు మానలేక పోతున్నాం. ఆయా తిధులు, నక్షత్రాలకి తగ్గ పూజలు పునస్కారాలవైపు మనస్సు లాగుతూ వుంటుంది. మాకు మీరిచ్చే సలహా ఏమిటి? అని అడిగాను. డాన్ స్టీవెన్స్ పాశ్చాత్యుడు. వాళ్ళ దేశాల్లో మనకున్నంత మంది దేవుళ్ళు లేరు, బహుశా అందుకనేమో, నా ప్రశ్నకి సమాధానం, 'తానొవ్వక, నొప్పింపక' అన్నట్లు ఇచ్చాడు. గమ్మత్తు ఏమిటీ అంటే, బాబాతో శాశ్వతంగా వుండటానికి వెడుతున్నానని డాన్ వెళ్ళిపోయాక, నా ప్రశ్నకు సమాధానం దొరికింది. సూటిగా కాదు పరోక్షంగా. అది ఎలాగున అంటారా... డాన్ మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ చర్చిలో ప్రార్ధనా సభ ఏర్పాటుచేస్తున్నాము. అనుమతి ఇవ్వండని భావూజీకి లండన్ ప్రేమికులు లేఖ వ్రాశారు. ఎవరైనా చనిపోతే, చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేయడం పాశ్చాత్యుల అలవాటు. ఆ అలవాటు ప్రకారమే డాన్ స్మారక ప్రార్ధనా సభ ఏర్పాటు చేసింది. మీ ఇష్టం అన్నారు భావు, అలా అని ఊరుకోలేదు... బాబా ప్రేమామృతం సేవించి తరించి బాబాలో లీనమయిన ధన్యుడు డాన్ ఏ కొద్ది మందికో మాత్రమే లభించే అదృష్టం అతన్ని వరించింది బాబా కృపవల్ల. అంతటి భాగ్యశాలికి వేరే స్మారక ప్రార్ధన సభలు అవసరం లేదు.

అయినా మీ ఇష్టం కానీయండి అన్నారు తమదైన శైలిలో భావూ. నా ప్రశ్నకి సమాధానం అడగకుండానే దొరికినట్లైంది.

# నిర్యాణం

కొవ్వూరుకు సమీపంలోని యాదవోలు గ్రామస్థురాలు శ్రీమతి పట్టపు సీతారత్నం (65) 26.6.2011 బాబాలో లీనమయ్యారని ఆమె కుమారులు తెలిపారు.

శ్రీమతి సీతారత్నం మౌన వార్షికోత్సవానికి మెహెరాబాద్‌లో హాజరయ్యేందుకై రైలు టిక్కెట్టు కూడా రిజర్వు చేయించుకున్నారని, ఇంతలో ఛాతీలో నొప్పితో బాబా నామ స్మరణ చేస్తూనే జూన్ 26న తుది శ్వాస వదిలారని తెలిపారు.

❀





## క్రొత్త పుస్తకం -సమీక్ష

# ప్రేమ మహాసాగరం




బాబా మండలి సభ్యుడు సేవక్ కొత్వాల్ బాబాతో గడిపిన మధుర క్షణాలు, ఆయన అనుభవాలన్నింటినీ ఆయన కుమార్తె నాజూ సావక్ కొత్వాల్ ఇంగ్లీషులో గ్రంధస్తం చేశారు. కాగా, తెలుగు బాబా ప్రేమికులందరికీ సేవక్‌జీని పరిచయం చేయాలనేఉద్దేశ్యంతో శ్రీ సి.వై. చింతామణి, విజయనగరం- ప్రేమ మహాసాగరం మకుటంతో అనువదించి ప్రచురించారు. ఈ గ్రంధాన్ని 86వ మౌన వార్షికోత్సవానికి రెండ్రోలు ముందు అంటే జూలై 8న, అహ్మద్‌నగర్ బాబా టస్టు ఆఫీసులో, ట్రస్టు చైర్మన్ శ్రీ భావూ కల్చూరీ లాంఛనంగా అవిష్కరించి బాబా ప్రేమికలోకానికి విడుదల చేశారు. సేవక్ కొత్వాల్‌తో భావూజీకి మంచి స్నేహం వుందని ఆయన అన్నారు. సేవక్ హాస్యప్రియుడు, సున్నిత మనస్సు కలవాడని, స్నేహశీలని, శాంత స్వభావి అని తన పాత జ్ఞాపకాలను భావూజీ గుర్తుచేసుకున్నారు. సావక్ అవతారుని కోసం తన సర్వస్వం అంకితమిచ్చిన ధన్యజీవి అని భావూజీ కొనియాడారు. ఆతని జీవితం అసాధారణమైనదని, బాబా ప్రేమికులందరికీ ఆదర్శం అనీ అన్నారు. తొలితరం బాబా మండలి సభ్యుడైన సేవక్ కొత్వాల్ బాబావారి ఆశ్రమానికి రాత్రి కాపలాదారునిగా వుండేవాడు. మస్తుల అన్వేషణలో సేవక్ విరివిగా పాల్గొన్నాడు. ఈ గ్రంధం చదివితే బాబాతో గడిపిన సేవక్ కొత్వాల్ అనుభవాలే కాదు, అవతారుని సమక్షంలో మండలి నడవడి అర్ధమవుతుంది. 272 పేజీలు గల ఈ పుస్తకం వెలను రూ. 50 గా నిర్ణయించారు. తెలుగు అనువాదం విషయంలో ఆసాంతం ఆంగ్ల భాషా పదకోశానికి సరిసమానంగా పూర్తి సాంప్రదాయ రీతిలో జరిగిన ఈ పుస్తకం 86వ మౌన వార్షికోత్సవం నాడు ప్రతి బాబా ప్రేమికుని చేతిలో కరదీపికగా కనిపించింది. ప్రతివారి ఇంట వుండవలిసినది, ప్రతి ఒక్కరూ చదవవల్సిన గ్రంధ మిది. ప్రాప్తిస్థానం- సి.వై. చింతామణి, విజయనగరం (94419 09847) శ్రీ జి.మోహన్‌దాస్, ధర్మవరం, 92474 98945 సంప్రదించగలరు.

# నిర్యాణం

శ్రీ వి.వెంకటేశ్వరరావు, రిటైర్డ్ జైలు సూపరింటెండెంటు, ఏలూరు, 2011 జూన్ 25న బాబాలో లీనమైనట్లు స్థానిక బాబా ప్రేమికులు ఒక ప్రకటనలో తెలిపారు.

# పని రాక్షసుడు

ఆంగ్లమూలం: The Real Treasure P. 25 by Rustom Falahadi
తెలుగుసేత: శ్రీమతి యం. శారద, హైదరాబాద్



## మన్సారీ చెప్పిన మాటలు

మెహెర్ బాబాను సాక్షాత్తు ఈ యుగావతారునిగా నమ్మిన మన్సారీ, 1938 నుండీ ఎగువ మెహెరాబాద్ – బాబా సమాధికి చేరువలో ఉండేది.తాను భౌతికంగా బాబా నివాసముండే ప్రాంతానికి అతి దగ్గరలో వుండాలనేది ఆమె చిరకాల కోరిక. బాబా ఆమె కోరిక మన్నించారు. ఆ మాదిరిగా మెహెరాబాద్‌లోనే 1938 నుండి ఆమె తుదిశ్వాస వదిలే వరకూ అక్కడే వున్నారు. అడపా దడపా మందుల కోసమో, బాబాని దర్శించుకునేందుకో దిగువ మెహెరాబాద్ దాకా వెళ్ళేందుకు మార్గంలో వున్న రైల్వేట్రాక్ దాటిందేమో కానీ, ఆమె ఎగువ మెహెదాబాద్‌లోనే బాబా నామ స్మరణలోనే అనుక్షణం గడిపింది. ఆమె ఏకాకిగా, ఓ సన్యాసినిలాగా, ఒంటరిగా మెహెరాబాద్‌లోనే గడిపింది. బాబా ప్రేమికులు ఎవరైనా ఆమెను కలిసినప్పుడు మాత్రం ఆనందంతో, సంతోషంగా ఎన్నో కబుర్లు చెప్పేది. ఆమె నాలుగు అడుగుల నాలుగు అంగుళాలు ఎత్తున ఉండేది. ఆమె బాబా ప్రేమలో ఇంకా పొట్టిదాన్నైపోవాలని, బాబావారి కోటు జేబులో ఇమిడిపోయేలా ఇంకా ఇంకా పొట్టిదాన్నైపోవాలని నవ్వుతూ అనేది.





**ఆమె ఒక సందర్భంలో చెప్పిన మాటలు ఇలా వున్నాయి:–**

'పని చేయాలని పరితపించే ఒక వ్యక్తి, ఎవరైనా తనకు పని ఇప్పించండి. ఫ్రీగా పని చేసిపెడతానని చెప్పాడు. ఐతే ఒక షరతు. తననెప్పుడూ పని ఇవ్వకుండా ఖాళీగా వుంచరాదని మాత్రం హెచ్చరించే వాడు.

ఒకవేళ తనకు తగిన పని ఇవ్వలేక, ఖాళీగా వుంచితే మాత్రం, తన చేత పనిచేయించుకుందామన్న వారినే ఆసాంతం కబళించేస్తాను. అమాంతం మింగేస్తానని, కరకరా నమిలేస్తానని గొప్పగా ప్రకటించాడు.

అలా చాలామంది ఆసామీల దగ్గర ఈ 'పనిమంతుడు' పనిచేశాడు. తీరా ఇచ్చిన మాట ప్రకారం సకాలంలో పని అప్పగించకపోయేసరికి, వాళ్ళని అన్నంత పనీ చేసి నమిలి మింగేసి, వాళ్ళని ఖతం చేసేసాడు. ఇతడిని ఎలా నియంత్రించాలో ఎవరికీ పాలుపోలేదు. ఉచితంగా పనిచేసే భలాఢ్యుడైన నౌకరు దొరకడం కూడా అసాధ్యమే కదా!! ఇది ఇలా వుంటే ఈ 'పని రాక్షసుడి' సంగతి బాగా తెలుసుండి, ఒక పెద్ద రైతు తన దగ్గర పనికి కుదుర్చుకున్నాడు.

నౌకరు తన ఏకైక షరతుని తిరిగి రైతుకి వినిపించాడు. అన్నింటికీ ఆ రైతు అంగీకరించాడు. ముందుగా ఆ రైతు పెద్ద నిచ్చెన తెచ్చి, దగ్గర్లోని ఇంటి గోడకు ఆనించమన్నాడు. ఆ తర్వాత ఆసామి నౌకరుకు పని అప్పగించాడు. అలా పని అప్పగిస్తూ, తాను చెప్పిన పనులన్నీ అయిపోగానే, ఇంటి గోడకు ఆనించిన ఈ నిచ్చెన పైకంటూ ఎక్కడం, దిగడమే నీ పని అని స్పష్టంగా చెప్పాడు. ఇలా ఒక పని అయిపోయాక రైతు మరొక పని ఇచ్చేలోగా నౌకరు, నిచ్చెన ఎక్కుతూ దిగుతూ వున్నాడు. ఆసామి అతని పనులన్నీ సక్రమంగా పనిరాక్షసుడితో క్రమంతప్పక సునాయాసంగా చేయించు కున్నాడు.

**కాలచక్ర భ్రమణంలో వయస్సురీత్యా తుదిశ్వాస వదిలి తనువు చాలించాడు పనిరాక్షసుడని ముసి ముసి నవ్వులు నవ్వుతూ మన్సారీ తన కథ ముగించారు.**

విన్నవాళ్ళందరూ ' ఇదేం కథ ' అని ముక్కున వేలేసుకున్నారు. కొందరయితే.. బేషరతుగా తమకు అర్థం కాలేదని ఒప్పుకున్నారు. అర్థం చెప్పమని అడిగితే, మన్సారీ – మళ్ళీ ఇలా చెప్పారీసారి. మనలో చాలామందిమి మనస్సును కంట్రోల్ చేయలేం. దాంతో పరిపరి విధాల మనస్సు దాని ఇష్టమొచ్చినట్లు తిరుగుతుంది. ఆదమరిస్తే మనల్ని మింగేస్తుంది కూడా!!

మన మనస్సు ఆ పని రాక్షసుడిలాంటివాడు. దానికి ఎప్పుడూ తగిన పని చూపించాలి.

మంచి ఆసామిలాంటి ఓ సద్గురువు సమక్షంలో మన ప్రాపంచిక పనులన్నీ చక్కబెట్టుకున్నాక, రాక్షసుడు నిచ్చెన మెట్లు ఎక్కి దిగిన మాదిరిగా, మనస్సుని నియంత్రిస్తూ భగవన్నామస్మరణలో కాలం గడపాలి. తద్వారా మన జీవిత లక్ష్యం సులువుగా చేరగలమని మన్సారీ సూక్ష్మంగా వివరించారు. నిజమే కదా !!.

## భాస్కరరావు గారి ఆధ్వర్యంలో
### ప్రేమికుల పెండ్లి

24.06.2011న ఉ:7:38 ని॥లకు మెహెర్‌స్థాన్‌లో శ్రీ కోడూరి శివరామకృష్ణ వరప్రసాద్ గారి నేతృత్వంలో, శ్రీ బాలగోపాల భాస్కర్ రాజు గారి నిర్వహణలో, తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ వాస్తవ్యులు చి॥ పి.వి.గణేశ్ రాజు తూర్పు గోదావరి జిల్లా మల్కిపురం మండలం, కేశనపల్లి గ్రామ వాస్తవ్యులు చి॥ల॥సౌ॥ ఆశాలతకు వైభవంగా మెహెర్ ప్రభుని సన్నిధిలో కర్మకాండలేని కళ్యాణం జరిగింది. కేశనపల్లి నుండి పెండ్లి కుమార్తె తరఫున సుమారు 30 మంది వరకు ప్రేమికులు హాజరైనారు. రాజమండ్రి, కొవ్వూరు, తాడేపల్లిగూడెం నుండి ప్రేమికులు హాజరైనారు.

భాస్కరరాజు గారి నిర్వహణలో జరిగిన కర్మకాండలేని వివాహములలో ఇది పదకొండవ వివాహం.

## కర్రి మురళీధర్ బాబాలో ఐక్యం



శ్రీ కర్రి మురళీధర్ (58) ఏలూరు, 2011 జనవరి 14న బాబాలో ఐక్యమయ్యారు. ఆయన కొంతకాలంగా స్వల్ప అస్వస్థతతో బాధపడుతున్నారు.

నిరంతరం బాబా నామస్మరణలో, బాబావారి సేవలో గడిపిన మురళీధర్ మృతి బాబా ప్రేమికులందరికీ తీరనిలోటు.

స్థానిక మెహెర్ బాబా సెంటర్ కార్యక్రమంలో విశేషంగా చురుకుగా పాల్గొనడమే కాకుండా, మురళీధర్ పలు విధాల తన సహకారం అందించేవారన్నారు. శ్రీ మురళీధర్ గొప్ప స్నేహశీలి అనీ, పలువురికి ఇతోధికంగా సహాయం అందించే స్వభావం కలవాడని కొనియాడారు. ఆయన ఆత్మకు మెహెరుడు శాంతి చేకూర్చాలని బాబాను ప్రార్థించినట్లు స్థానిక బాబా ప్రేమికులు తెలిపారు. కృష్ణా జిల్లా పెరికేడు సెంటర్ వ్యవస్థాపకులైన శ్రీ సింహాచలం వీరికి సమీప బంధువులు. వీరికి భార్యా, ఒక కుమార్తె వున్నారు. కుమార్తె ఇటీవలనే ఏలూరులో ఇంజనీరింగ్ కళాశాలలో చేరిందని బాబా ప్రేమికులు తెలిపారు.





## ఆంధ్రా రెస్ట్ హౌస్ ప్రత్యేక విన్నపము

ఆంధ్రా రెస్ట్ హౌస్‌లో జీవిత సభ్యులుగా చేరి (రూ.25,000/-లు లేదా అంతకు మించి) రెస్ట్ హౌస్ అభివృద్ధికి, నిర్వహణకు తోడ్పవల్సిందిగా కార్యదర్శి శ్రీ వై. యస్. రావ్ ఒక ప్రకటనలో కోరారు. బాబా మన ఆంధ్రులకు యిచ్చిన ఒక సదవకాశమని ఆయన అన్నారు. జీవిత సభ్యులకు ఎల్లవేళలా ఆంధ్రా రెస్ట్ హౌస్‌లో వసతి / భోజన సదుపాయములు కల్పించుటలో ప్రాధాన్యత వుంటుందన్నారు.

**పోషకులు పథకం-** అదే మాదిరిగా రూ.5,000/-లు అంతకు మించి ప్రేమ విరాళములు సహాయాన్ని అందచేసినవారిని ఆంధ్రా రెస్ట్ హౌస్ అభివృద్ధికి, నిర్వహణకై పోషకులు పథకంలో నమోదు చేయవలెనని ప్రతిపాదించడమైనది.

బాబా ప్రేమికులు ఈ పథకంలో అధిక సంఖ్యలో పాల్గొనవల్సిందిగా శ్రీ రావ్ కోరుతున్నారు. ఆన్‌లైన్‌లో విరాళములు పంపుటకు: సెక్రటరీ, ఆంధ్రా మెహెర్ బాబా సేవాశ్రమ సొసైటీ, మెహెరాబాద్ పేరున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వి.ఆర్.డి.ఇ. బ్రాంచి, బ్యాంకు ఐ.ఎస్.ఎఫ్.నెంబరు. 0010712 మరియు సేవింగ్స్ బ్యాంక్ ఖాతా నెం. 31057241962 ద్వారా పంపగోరుతున్నారు.

## నర్సారావుపేట

నర్సారావుపేట బాబా సెంటర్‌లో ప్రతి గురువారము, ఆదివారము పౌర్ణమి కార్యక్రమములతో బాటుగా ప్రతి నెల ఒక రోజు జరిగే బీదల అన్నదానము 29.05.2011న మదర్ అనాథ శరణాలయము పిల్లలందరికీ రెండు నోట్సులు, ఒక పెన్, ఒక పెన్సిలు, ఒక స్కేలు, ఒక రబ్బరు పంచడమైనది. పై కార్యక్రమమునకు... రాఘవరపు సుబ్బలక్ష్మి, శ్రీనివాసరావు (తెనాలి), దివ్వెల సుబ్రహ్మణ్యం, మెహెర్‌వాణి ఆర్థిక సహకారం అందించారని స్థానిక సెంటర్ అధ్యక్షులు శ్రీ వంకాయల అచ్యుతరావు ఒక ప్రకటనలో తెలిపారు.

❃ శ్రీమతి పరాకుశం లక్ష్మీదేవి, శ్రీ చక్రధర స్వామి గార్ల ప్రథమ పుత్రుడు చి॥ రవి కుమార్ వివాహము చి॥ల॥సౌ॥ అవంతి తో ఆచూరి గార్డెన్స్ ఎ/సి ఫంక్షన్ హాల్, కల్కట్రేట్, మిర్యాలగూడ రోడ్, నల్గొండలో 18.06.2011, శనివారం రోజున ఉదయం గం॥ 11:11 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

❃ 29.05.2011 ఆదివారంనాడు వెలమపేట, సాలూరులో శ్రీ గుల్లిపల్లి రాజుగోపాల్ శ్రీమతి ధనలక్ష్మిగారు అవతార్ మెహెర్‌బాబా ప్రేమిక సహవాస్ కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు ఆహ్వానం పంపారు.

❃

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

పగలంతా ఆ చుట్టు పక్కల అడవులలో నుంచి పక్షుల కుహూహూ నినాదములు, ముఖ్యంగా అన్నిటి కంటే ఎక్కువగా రకరకాలగా వినిపించే బుల్ బుల్ కంఠారవములు. అస్తమానమయే సరికి వినిపించే నక్కల కూతలు, ఇంకా రాత్రి ఒక్కొక్కప్పుడు చీకట్లో పొదలలో నించి దూరుతూవచ్చి తోటగోడల మీద సుందరమైన వాటి శరీరాలతో పడుకొను చిరుత పులులను చూసి కావలివారు హుషారుగా ఉండడం – ఇదీ అక్కడి వాతావరణంలోని విశేషాలు. ఈ మనోహరమైన అరణ్య మధ్యమునందు ఉన్న ఆ యింటికి నూరు గజాల దూరంలో ఇనుప రేకులతో కప్పబడి ఎత్తుగా ఉన్న రాతి గోడలతో కట్టబడిన ఒక చౌకంగా ఉన్నగది ఉన్నది. దాని గోడలకు జేగురు రంగు పూసేరు. దానిలోకి వెళ్ళుటకు ఒక ద్వార బంధమున్నది. దాని పాత టేకు తలుపులు తెరిస్తే కుయ్యోమన్నట్లు చప్పుడవుతుంది. దానికి వేరే దొడ్డి కూడా వుంది. బాబా అయన పరివారంతో రాగానే ఈ గది మస్తు ఆశ్రమంగా పనికి వచ్చేలా చేయమన్నారు. ఆ ప్రదేశం అంతా పరిశుభ్రం చేయించేరు. గది బయట గోడకి తడకలు కట్టించి నేల చపటా చేయించి స్నానాలకి ఒక చిన్నగది తయారుచేశారు. ఆ స్థలం అంతా బాబా మస్తు కార్యక్రమం జరిపేదానికి వీలుగా అన్నీ ఇక్కడో చిలక్కొయ్య, అక్కడో దీపం, బాల్చీలు పెట్టుకొనేందుకు ఒక తిన్నె, దగ్గరలోనే మరుగుదొడ్డి ఏర్పాటు, పగలంతా కూర్చోడానికి, రాత్రిళ్ళు పడుకోడానికి అన్ని ఏర్పాట్లు చేయించేరు. కావలసినపుడు బయటనుంచి కూలీలను రప్పించి పనులు చేయించేరు. లేకపోతే బాబా చెప్పినట్లు మండలివారే చేసేరు. విష్ణు ప్రతిరోజూ బజారుకుపోయి ఇంట్లోకి ఉపయోగానికి కావలసిన కుర్చీలు వగైరా ఇతర సామానులు తీసికొని వచ్చేవాడు. ముదురు గోధుమ వన్నెగల కంబళ్ళు అక్కడ పల్లెటూరివాళ్ళు నేసి తెస్తే పుచ్చుకున్నారు. మస్తులకి కొత్త కఫ్నీలు, స్నానాలకి, బట్టలుతకడానికి సబ్బులు భోజనాలు చేయడానికి పళ్ళేలు గిన్నెలు రోజురోజు కావలసినవన్నీ అమర్చుకున్నారు. ఈ విధంగా ఆ ఆశ్రమం యొక్క కళాసృష్టి రూపొందినది.

కొన్ని వారాలు ముందుగానే బాబా కొంతమంది శిష్యులకు ఆజ్ఞలు ఇచ్చి ఒకరిని గుజరాత్ దేశానికి ఒకరిని మధ్యరాష్ట్రానికి ఒకరిని బొంబాయికి ఈ విధంగా ఒక్కొక్క ప్రదేశానికి పంపుతూ అక్కడక్కడ ముజ్జాబ్‌ల (బ్రహ్మీ భూతులు) వలెను సాలిక్‌ల (పరమాహంసలు) వలెను ఉన్న బాగా అభివృద్ధినందిన మస్తుల కొరకు వెదకి అటువంటి వారిని తొమ్మండుగురిని మహాబలేశ్వర్‌కి డిసెంబరు 20వ తేదీ నాటికి తీసికొని రావలెనని చెప్పినారు. ఆ తేదీనాడు ఆశ్రమం ప్రారంభం చేయవలెనని వారి సంకల్పం.

అదేంమాయోకాని వెళ్ళిన శిష్యుల దురదృష్టమో, లేక బొత్తిగా అది వాళ్ళ చేతకాని





తనమో ఏమో గాని ఒక్కరి ప్రయత్నమూ కూడా సఫలం కాలేదు. డిసెంబరు 20వ తారీఖుకు ఆశ్రమం అంతా తయారయినప్పటికి ఇంతమందినీ పంపితే ఆఖరికి బషీర్ అనే ఒక్క ముసలి మహమ్మదీయుణ్ణి చూస్తే జాలి కలిగేలా వుండేవాణ్ణి మస్తు అనుకుని లాక్కొచ్చారు. అందుచేత సహజంగానే వాతావరణం కొంచెం మందకొడిగా ఉంది. అలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలో చర్చించడానికి బాబా అందరినీ సమావేశ పరచేరు, దాని ఫలితంగా అహమద్‌నగర్ నుంచి గొప్ప మస్తు అయిన అలీషాని తీసుకు రమ్మన్నారు. మరి కొంతమంది మస్తులను వెదకి తీసుకొని రమ్మనమని మళ్ళీ పంపుతూ ఒక్కొక్కడు ఒక్కడినైనా వెంట బెట్టుకోకుండా రావద్దని చెప్పేశారు. ఆశ్రమం మూడు భాగాలుగా విభజించుటకు బాబా నిశ్చయించారు. ఒకటి మస్తుల కోసం, ఒకటి దైవోన్మత్తుల కోసం, ఒకటి దిక్కు లేని ముసలివాళ్ళు, అనాథలు అవధ్యుల కోసం.

ఈ మాటు చేసిన కృషి ఫలితంగానూ అందుకు నియమింపబడ్డ మనుష్యుల శ్రద్ధ తెలివి తేటల వలన, కొద్దిరోజులయ్యేసరికి ఆశ్రమంలో జన సంచారం, మానవ నివాసం ప్రారంభం అయింది. చెప్పగానే అహమద్‌నగర్ నుంచి అలీషాను తీసుకువచ్చేశారు. అతడు రోజంతా పెట్టె తరువాత పెట్టె సిగరెట్లు ఊదేస్తూ ఒక్కడూ తన మంచంమీద విగ్రహంలాగ కూర్చొని ఉండేవాడు. ఇంకా కొంతమందిని ఎవరినో ఒకరిద్దరి మస్తులని వెంటబెట్టుకుని వచ్చేరు. కాని అందులో తగిన వాళ్ళని కొద్దిమందిని ఉంచి మిగతావాళ్ళని భోజనంపెట్టి ఒక రాత్రి విశ్రమించిన తరువాత పంపేసేవారు.

ఎవరు వచ్చారో ఎవరు వెళ్ళారో ఆ వివరాలన్నీ ఎందుకని వ్రాయడం లేదు. అవన్నీ తెలుసుకోవాలంటే అనుబంధంలో చూడవలసిందే. ఆ తారీఖులు ఆ పేర్లు అన్నీ ఇక్కడేకరువు పెడితే చాంతాడంత పొడగవుతుంది. ఊరికే ఆశ్రమం యొక్క సాధారణ చిత్రం రూపకల్పనచేసి అందులోని ముఖ్యవ్యక్తుల గురించి మాత్రం విశేషంగా వ్రాస్తారు. మరియిప్పుడు దినచర్య గురించి చెప్తుతాను.

ప్రభాత వాయు సంచలన వేగం వల్ల ఇంటి కప్పుమీద ఉన్న ఆకులు కదులుతూ గలగల మంటూంటే బైదుల్ లేచి లాంతరుతో దీపం కొంచెం పెద్దది చేసి ప్రతి ఆశ్రమ వాసుని వద్దకు వెళ్ళి భుజం పట్టుకుని కుదిపి లేపే వాడు. ఇక అక్కణ్ణించి కాళ్ళు జాపే వాడు చేతులు జాపేవాడు. మూలిగేవాడు ఈవిధంగా దుప్పటీలలోంచి అయిష్టంగా ఇవతలికి వచ్చి చలిగాలికి గొంతుకలు పట్టుకుంటే కాండ్రించి ఉమ్మివేసేవాళ్ళు, గొంతుకలు సవరించుకొనేవాళ్ళు, కాసేపటికి తెల్లవారగానే దంత ధావనం చేసుకొని ముఖం కడుక్కొనే సరికి ఉదయం 6:30 గంటలకి ఒక్కొక్కరికి ఒక పెద్ద గిన్నె నిండా టీ పట్టుకొచ్చి యిచ్చేవారు.

బాబా ప్రధానమైన పని ఎనిమిది, తొమ్మిది గంటల మధ్య ప్రారంభ మయేది. కొంత మందిని స్నానం చేయించేవారు. **(సశేషం)**

# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్‌వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.

మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,

అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.





# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్‌దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము.

మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.